విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 3, అక్టోబరు - 2024 8 పేజీలు

దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్న గాడ్సే వారసులకు వ్యతిరేకంగా

సమైక్యత సమగ్రత కోసం కృషి చేయడమే గాంధీకి ఘనమైన నివాళి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఓబులేసు ఉద్ఘాటన

విశాలాంధ్ర- కడప రూరల్ : మతం పేరుతో మారణ హోమం సృష్టిస్తూ, కులాల మధ్య కుతంత్రాలు చేస్తూ, తినే తిండి పై కట్టుకునే బట్టలపై ఆంక్షలు విధిస్తూ వైషమ్యాలను రగిలిస్తూ, దేశ సంపదను కొల్లగొట్టే దేశద్రోహుల కొమ్ముగాస్తు సమైక్యత సమగ్రతకు భంగం కలిగిస్తూ గాంధీని చంపిన గాడ్సే వారసులు పాలిస్తున్న దేశంలో సమైక్యత సమగ్రత కోసం కృషి చేయడమే గాంధీకి ఘనమైన నివాళి అని సిపిఐ రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు జి. ఓబులేసు అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం స్థానిక వన్ టౌన్ కూడలి వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, నగర కార్యదర్శి ఎన్ వెంకట శివ, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగ సుబ్బారెడ్డి, ఎంవి సుబ్బారెడ్డి, వేణుగోపాల్ పి చంద్రశేఖర్, గంగా సురేష్, వలరాజు, శివశంకర్ ఇతరులు పాల్గొన్నారు.

కలుషిత నీరు తాగి 25 మందికి అస్వస్థత

వాంతులు, విరేచనాలతో ఆసుపత్రిలో చికిత్స
అధికారులు నిర్లక్ష్యంతోనే ఈ ఘటన :ప్రతిపక్షాలు

విశాలాంధ్ర - జమ్మలమడుగు :పట్టణంలోని నేతాజీ నగర్ కాలనీలో కలుషిత త్రాగునీరు త్రాగడం వలన 25 మంది అస్వస్థకు గురయ్యారు. వీరందరూ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరారు. జమ్మలమడుగు ప్రభుత్వ ఆసు పత్రిలో వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించడం లేదని రోగులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రోగుల బంధువులు కలుషిత నీరు త్రాగి అస్వస్థకు గురైన వారిని జమ్మలమడుగు పట్టణంలోని ప్రవేట్ ఆసుపత్రికలకు రోగు లను తరలించారు. గత కొద్ది రోజుల నుండి త్రాగునీరు మురికి వాసన వస్తున్నప్పటికీ మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు ఆరోపించారు. మురుగునీరు త్రాగునీరులో కలవడం వల్ల రోగులకు వాంతులు, విరేచనాలతో బాధపడుతున్నట్లు వైద్యులు చెబు తున్నారు. వాంతులు విరేచనాలు తగ్గకపోవడంతో కొంత మంది రోగులను మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ఐసీయూలో ఉంచి పర్యవేక్షణ చేస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటన జరిగిందని తెలుసుకున్న ఎన్డీఏ కూటమి నాయకులు నాగేశ్వర్ రెడ్డి, గోన పురుషోత్తం రెడ్డి, నల్లంశెట్టి

2

గ్రామసభల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం

రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
పంచాయతీ అభివృద్ధి ప్రణాళికతో గ్రామాల రూపురేఖలు మార్చాలి..జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : గ్రామసభల ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించుకోవాలని రాష్ట్ర రవాణా క్రీడా యువజన శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా.. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించిన మేరకు లక్కిరెడ్డిపల్లెలో ప్రజా దర్బార్ ప్రత్యేక గ్రామసభ ప్రజా ప్రణాళిక కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ సుద్దల అహల్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ గ్రామ సభలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్దేశించిన 29 అంశాలలో పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను ప్రజల భాగస్వామ్యంతో రూపొందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి జిల్లా మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్య క్రమంలో మంత్రివర్యులు మాట్లాడుతూ... స్వాతంత్ర సిద్ధించి 75 సంవత్సరాలు గడిచిన పిదప ప్రధాని మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాబోయే అమృతకాలంలో గ్రామ స్వరాజ్యాన్ని, అభివృద్ధిని కాంక్షిస్తూ సర్పంచ్ అధ్యక్షతన ఈ ప్రత్యేక గ్రామసభను ఏర్పాటు చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయం. భారతదేశం ఆకాంక్షిత జిల్లాలలో 750 గ్రామ పంచాయతీలలో రాష్ట్రం నుంచి 12 పంచాయతీలు ప్రత్యేక గ్రామసభల ప్రజా ప్రణాళికకు ఎన్నిక కాగా అందులో లక్కిరెడ్డిపల్లె ఉండ డం మనందరి అదృష్టం. రాబోయే 25 సంవత్సరాల అమృతకాలంలో మాన వ వనరులు, మౌలిక వసతులు, నిధుల సమీకరణ, విని యోగం

2

ప్రాయశ్చిత్తంతో పరివర్తన చెందాలి

జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఉద్ఘాటన

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : క్షణికావేశంలో నేరం చేసి శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు ప్రాయశ్చిత్తంతో పరివర్తన చెందాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటిఅన్నారు. బుధవారం మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా జైళ్లశాఖ ఆధ్వర్యంలో స్థానిక పురుషుల కేంద్ర కారాగారం, ప్రత్యేక మహిళా కారాగారం..లలో జరిగిన ఖైదీల సంక్షేమ దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ముఖ్య అతిథిగా హాజరు కాగా, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్, ఇంచార్జ్ సెక్రటరీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా కారాగారాలలో జరిగిన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ.నేరస్తులను అసహ్యించు కోకూడదు.. ఆ నేరానికి దారితీసిన పరిస్థితులను మాత్రమే అసహ్యించుకోవాలన్నారు. అందుకే ప్రభుత్వం ఖైదీల సంక్షేమానికి ఎనలేని ప్రాధాన్యతను ఇస్తూ ఎన్నో వస తులను కల్పించిందన్నారు. వృద్ధుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా మన ప్రభుత్వం

2

దేవాదాయ శాఖను రద్దు చేయాలి

ఆలయాలను ధార్మిక సంస్థలకు అప్పగించాలి
తిరుమల ప్రాధాన్యతను కాపాడాలి ..మహా ర్యాలీలో విశ్వహిందూ పరిషత్ డిమాండ్

విశాలాంధ్ర-రాజంపేట:రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న దేవాలయాలను హిందూ ధార్మిక సంఘాలకు అప్పజెప్పి, దేవాదాయ ధర్మాదాయ శాఖను పూర్తిగా రద్దు చేయాలని విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర ప్రాంత కార్యదర్శి కాకర్ల రాముడు, శ్రీనివాసులు నాయుడు, పోకల ప్రభాకర్, రెడ్డయ్య రాజు, సుధాకర్ బాబు, పెంచల్ రెడ్డి, భానుమూర్తి శర్మ, సాయి లోకేష్ తదితర నేతలు డిమాండ్ చేశారు.తిరుమల మహా ప్రసాదమైన లడ్డు కల్తీ జరిగిన నేపథ్యంలో దేవాలయాల స్వయం ప్రతిపత్తి విషయంగా విశ్వహిందూ పరిషత్ బుధవారం రాజంపేట పట్టణంలో మహా ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ స్థానిక రోడ్లు మరియు భవనాల శాఖ అతిథి గృహం నుంచి ప్రారంభమై మార్కెట్, పాత బస్టాండు మీదుగా రైల్వే స్టేషన్ రోడ్డులోని సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు సాగింది.ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్తు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దేవాల యాలలో పనిచేస్తున్న అన్యమతస్తులైన ఉద్యోగులను తక్షణం తొలగించాలని కోరారు. తిరుమల మహా ప్రసాదమైన లడ్డు విషయంలో

2

పులివెందులలో మితిమీరిన అసాంఘిక కార్యకలాపాలు

టీడీపీ వందరోజులలోనే అరాచక పాలన
యధేచ్చగా జిలిటిన్‌స్టిక్స్ విక్రయాలు ఎంపీ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలు మితిమీరాయని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆరోపించారు. కాలం ఒకేలా ఉండదంటూ ఎన్డీయే కూటమి పాలకులను ఆయన హెచ్చరించారు. పులివెందుల పట్టణంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వంద రోజులలోనే అరాచక పాలన నడిచిందన్నారు. ఎక్కడపడితే అక్కడ యధేచ్చగా జిలిటిన్‌స్టిక్స్ క్రయ, విక్రయాలు జరుగుతున్నాకన్నారు. వంద రోజులలోనే ఎన్డీయే పరిపాలన వైఫల్యం చెందిందని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో అరాచక పాలన నడుస్తుందన్నారు.ఈ వంద రోజుల పాలనలో పులివెందులతో పాటు జిల్లా వైసిపి నేతలపై దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వంద రోజుల్లోనే కూటమి ప్రభుత్వం అసంతృప్తి మూటగట్టుకుందని విమర్శించారు. పులివెందుల లో ఇష్టానుసారం మట్కా, జూదం నడిపిస్తున్నారని తెలిపారు. గత వంద రోజుల్లోనే దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని వెల్లడించారు. రాజగోపాల్ రెడ్డి ని నడి రోడ్డు పై కొట్టుకుంటూ టిడిపి ఆఫీస్ కు తీసుకెళ్ళారన్నారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో పులివెందుల ప్రశాంతంగా ఉండేదన్నారు. పులివెందుల లో అభివృద్ధి సంక్షేమం తప్ప ఇలాంటి సంస్కృతి లేదని పేర్కొన్నారు. లా అండ్ ఆర్డర్ గాడి తప్పిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం పులివెందుల కు కొత్తగా చేయాల్సింది ఏమీ లేదన్నారు. పులివెందుల లో జగన్ చేసిన అభివృద్ధి ని కొనసాగిస్తే చాలు అన్నారు. పులివెందుల లో ఎంతో అద్భుతంగా నిర్మించిన మెడికల్ కాలేజ్ కి అడ్మిషన్లు రాకుండా చేసింది కూటమి ప్రభుత్వమే అన్నారు. వి కొత్తపల్లె గ్రామంలో విఆర్ఎ నరసింహ అనే వ్యక్తి ని జిలెటిన్ స్టిక్స్ పేల్చి హత్య చేశారని ఆరోపించారు. ఇలాంటి ఘటనతో జిల్లాలో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. పులివెందుల విచ్చలవిడిగా డిటోనేటర్లు,జిలెటిన్ స్టిక్స్ లభిస్తున్నాయని వ్యాఖ్యనించారు. వేముల మండలం లో అక్రమ మైనింగ్ వల్ల జిలెటిన్ స్టిక్స్ లభిస్తున్నాయని అక్రమ మైనింగ్ అడ్డుకోవాలని రెవెన్యూ అధికారులకు, జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశామన్నారు. అక్రమ మైనింగ్ అడ్డుకోవాలని వైకాపా తరపున డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. తిరుమల లడ్డు వివాదం పై సుప్రీంకోర్టు స్పష్టమైన వ్యాఖ్యలు చేసిందన్నారు.ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి గా బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన చంద్రబాబు బురదజల్లే విధంగా మాట్లాడటం దేశ వ్యాప్తంగా చూశారన్నారు.దేవుడిని అడ్డం పెట్టుకొని ఇలాంటి పనులు చేయద్దని హితవు పలికారు.

కలుషిత నీరు తాగి 25 మందికి అస్వస్థత

(మొదటి పేజీ తరువాయి)

నాగార్జున,ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి, సిపిఐ కార్యదర్శి ప్రసాద్ తదితరులు బాధితులను పరామర్శించారు.ఈ సందర్భంగా జమ్మలమడుగు సిపిఐ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ గత కొంత కాలంగా జమ్మలమడుగు పట్టణంలో పారిశుద్ధ్య పనులు చేపట్టడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. జమ్మలమడుగు పట్టణం రోజు రోజుకు విస్తరిస్తూ ఉండడంతో మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. అలా పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచడం వలన పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు వీలుగా ఉంటుందన్నారు. జమ్మలమడుగు పట్టణంలో చాలా ప్రాంతాలలో త్రాగునీరు పైప్ లైన్లు మురుగు కాలువలలో కలిసిపోయి ఉన్నాయని అన్నారు. మురుగు కాలువల్లో త్రాగునీరు పైపులు ఉండడం వలన ఆ పైపులు లీకై మురుగునీరు ప్రజలు త్రాగడం వలన రోగాల బారిన పడుతున్నారని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గ్రామసభల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రణాళిక బద్ధంగా జరగాలి. జిల్లాలో చేపట్టిన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా నందలి స్వచ్ఛ కార్మికులు, అధికారులు, ప్రజలందరూ భాగస్వాములు కావడంతో ఉత్తమ పనితీరుతో సఫారీ కర్మచారి అంశంలో మన జిల్లాకు అవార్డు రావడం మనందరికీ గర్వకారణం. నేడు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి. ఈ సందర్భంగా మన జిల్లాకు ఘన కీర్తి రావడం, అరుదైన గౌరవం దక్కడం జరిగింది. ఇందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సన్మానించడం జరిగింది. యువకులు ఉత్సాహవంతలైన జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ఎస్పీ గారు మన జిల్లాకు నాయకత్వం వహిస్తున్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో అన్నమయ్య జిల్లాను అన్ని విధాల అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తారని ఆకాంక్షిస్తున్నామన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో 100 రోజుల్లోనే అనేక సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నాం. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో డీఎస్సీ ద్వారా 16,450 టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ ని ప్రకటించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు దక్కుతుంది. గత ప్రభుత్వంలో భూములు అన్యాక్రాంతం కావడం, ట్యాంపరింగ్ జరగడం, ఆన్లైన్లో పేర్లు మార్పడం జరిగింది. రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ ప్రత్యేక గ్రామసభలను ఉపయోగించుకొని సమగ్రంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలలో గ్రామపంచాయతీలలో జరిగిన గ్రామసభల్లో దాదాపు 1.20 కోట్ల మంది హాజరు కావడం జరిగింది. సఫాయి మిత్రులు గ్రామ సర్పంచులు, మెంబర్లు, ప్రజా ప్రతినిధులు అధికారులు అందరూ పాల్గొన్నారు. ఎక్కడెక్కడ చెత్త ఉందో గుర్తించి వాటిని తొలగించి పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టామన్నారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన ఈ కార్యక్రమాలను జిల్లా మంత్రి ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి, రాష్ట్రస్థాయి అధికారులతో మాట్లాడి జిల్లా యంత్రాంగానికి పూర్తిగా సహాయ సహకారాలు అందించిన కృషి ఫలితంగా మన జిల్లాకు సఫారీ కర్మచారి అంశంలో అవార్డు దక్కడం మనందరికీ గర్వకారణమన్నారు. పంచాయతీలను అత్యంత సుందరంగా, స్వచ్ఛంగా చేసుకోవడం మనందరి బాధ్యత. చెత్త నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. సఫాయి మిత్రులు ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించాలి. ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మొదటి దఫాలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.30 కోట్లు వచ్చాయి. పది రోజుల్లో మరొకరు రూ.30 కోట్లు రానున్నాయన్నారు.మండలం యువ నాయకులు మదన్ మోహన్ త్రాగునీటి సమస్య ఉందని. మంత్రి చొరవతో ఇప్పటికే 15 బోర్లు వేశారని, మరొక 20 బోర్లు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాకార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీ ప్రసన్న, టీడీపీ మండల యువ నాయకులు మదన్ మోహన్ , బీజేపీ మండల అధ్యక్షుడు కొండూరు వెంకట్రామ రాజు, మాజీ ఏ.పీ.ఐ.ఐ.సి.చైర్మెన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రెడ్డయ్య యాదవ్, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్, మండల టీడీపీ బిసి సెల్ నాయకులు శంకరాపు జయరాం, కాంట్రాక్టర్ యాగంటి పాపయ్య , గురుస్వామి వెంకటేశ్వర్లు, కొమ్మనపల్లి శివ, టి.ఎన్.టి.యు. జిల్లా కార్యదర్శి ఆదిమూలం రామచంద్ర, కన్వీనర్ వీరాంజనేయులు, శివ మల్రెడ్డి, దేవానంద రెడ్డి, ధర్మరాజు, బాబుల్ రెడ్డి,కావలి ఆంజనేయులు, మూగి వెంకటరమణ, జనార్ధన్ రెడ్డి, దండే శ్రీనివాసులు, నస్రుద్దీన్, విశ్వనాథ, వెంకటకృష్ణ, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపిటిసిలు, పలుశాఖల అధికారులు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : టీడీపీ నేత శివరామిరెడ్డి

విశాలాంధ్ర - సుండుపల్లె : గ్రామసభను కూటమి ప్రభుత్వ నాయకులు నిర్వహించారు ఈ సందర్భంగా సీనియర్ నాయకులు యర్రపురెడ్డి శివ రామిరెడ్డి,శివరాం నాయుడు లు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులతో మొదలుకొని పింఛన్, నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, గృహాలు వంటి సంక్షేమ పథకాలలో సదరు మనిషికి కారున్నా పొలమున్నా వారికి క్షేమ పథకాలు ఇవ్వలేదని చంద్రన్న పాలనలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా నాయకులుగా మేము అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు జరిగేలా చూస్తామన్నారు మన తెలుగుదేశం ప్రభుత్వంలో,దసరా పండకు మహిళలకు ఉచిత బస్సు, దీపావళి పండగ సందర్భంగా మహిళలకు ఉచిత 3 గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు అనంతరం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సుండుపల్లి గ్రామ పంచాయతీ ప్లానింగ్ 2025-26 సంవత్సరానికి గ్రామసభ ద్వారా ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సుండుపల్లి మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు సుండుపల్లి మండల అభివృద్ధి అధికారి రామచంద్రయ్య జాతీయ గ్రామీణ ఉపాధి సిబ్బంది, రాజంపేట అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ జగదీష్ స్వామి,జనసేన వీర మహిళ రెడ్డిరాణి,మండల తెలుగు యువత అధ్యక్షులు మాలేపాటి సురేష్ నాయుడు, స్కూల్ కమిటీ చైర్మన్ గౌస్, మంగీర సురేష్,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

దేవాదాయ శాఖను రద్దు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కల్తీ చేసిన ఘటనలో నిందితులను గుర్తించి, కఠినంగా శిక్షించాలని తిరుమల ప్రాధాన్యతను కాపాడాలని వారు డిమాండ్ చేశారు.దేవాలయాల పాలక మండళ్లలో అన్యమతస్తులను, రాజకీయ నాయకులను సభ్యులుగా నియమించారని, ధార్మిక సంస్థలను అందులోని సంఘ సభ్యులను మాత్రమే పాలకమండళ్లలో నియమించాలని పూర్తిగా దేవాలయాలను ప్రభుత్వ అధీనం నుండి తప్పించి ధార్మిక సంస్థలకే అప్పజెప్పాలని వారు డిమాండ్ చేశారు.భారత్ మాతాకీ జై ... జై శ్రీరామ్... తొలగించాలి తొలగించాలి ...దేవాలయాలలో పనిచేస్తున్న అన్య మతస్తులను తొలగించాలి... రద్దు చేయాలి రద్దు చేయాలి దేవాదాయ శాఖను రద్దు చేయాలి... తేవాలి తేవాలి హిందూ ధార్మిక బోర్డును తేవాలి... వర్ధిల్లాలి వర్ధిల్లాలి... హిందువుల ఐక్యత వర్ధిల్లాలి... అంటూ వందలాదిమంది జెండాలు చేతబూని, ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సత్సంగ్ ప్రముఖ్ లక్ష్మీనారాయణ, వై జయసింహస్వామి తుంగా వెంకటరమణారెడ్డి, ఏ. ఆంజనేయ రెడ్డి, కే. వీరారెడ్డి, చీనేపల్లి చంగయ్య, పోతు గుంట నాగేశ్వరరావు, రాజంపేట ప్రఖండ సత్సంగ్ ప్రముఖ గంగనపల్లి వెంకటరమణ, సామాజిక సమత ఫౌండేషన్ ప్రతినిధులు సూర్యనారాయణ, విశ్వహిందూ పరిషత్తు సభ్యులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దేవాలయాల పాలకమండల సభ్యులు, భారతీయ జనతా పార్టీ, భజరంగ్ దళ్, రాష్ట్ర స్వయంసేవక్ సంఘ్ కార్యకర్తలు, వివిధ ధార్మిక సంఘాల సభ్యులు, విశ్వహిందూ పరిషత్తు మహిళ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాలకు మంచములు, పరుపులు వితరణ

విశాలాంధ్ర- నందలూరు : నందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు లయన్స్ క్లబ్, వాకర్స్ క్లబ్ వారు బుధవారం మంచాలు పరుపులు వితరణ గావించారు. ఈ సందర్భంగా స్పెషల్ పోలీస్ ఎస్ఐ రామ్మోహన్ మాట్లాడుతూ రోజువారీ వైద్య సేవలకు వచ్చేటువంటి రోగులైన వృద్ధులు, బాలింత మహిళలకు ఆసుపత్రి నందు వైద్య చికిత్సలు తీసుకొనుటకు మంచములు తక్కువ ఉన్న కారణంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని స్థానిక ఆసుపత్రి వైద్యులు టిడిపి నాయకులు మోడపోతుల రాము ద్వారా మా దృష్టికి తీసుకురావటం జరిగింది అని అన్నారు. ఈ ప్రక్రియలో గాంధీ జయంతి సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కొండూరు శరత్ కుమార్ రాజు సూచన మేరకు 4 ఐరన్ మంచములు, పరుపులు, దిండ్లు అందజేశామని అన్నారు. దాతలకుఆసుపత్రి వైద్యులు డాక్టర్ శరత్ కమల్ , కార్తీక్ విశ్వనాథ్లు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విభా ఎరుడైట్ స్కూల్ చైర్మన్ డాక్టర్ జయభాస్కరరావు, మన్నెం రామమోహన్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కుర్రా మణి యాదవ్, మోడపోతుల రాము, క్లబ్ ట్రెజరర్ కొత్తపల్లి రాజా చారి, జంగం శెట్టి హరి, గాడి సునీల్ రెడ్డి,గంధం గంగాధర్, ఉప్పు శెట్టి సుధీర్,గుండు సురేష్,ఆంజనేయులు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రాయశ్చిత్తంతో పరివర్తన చెందాలి

(మొదటి పేజీ తరువాయి)

నెలకు రూ.4 వేలు చొప్పున పెన్షన్ ను ఇంటి వద్దనే అందిస్తుందన్నారు. క్షణికావేశంలో నేరం చేసి ఇక్కడకు ఖైదీలుగా వచ్చిన మీరు ప్రాయశ్చిత్తంతో పరివర్తన చెందాలన్నారు. కారాగారంలో ఉన్నప్పటికీ ఉన్నత విద్యను అభ్యసించాలని ఖైదీలను ఉద్దేశించి అన్నారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్, ఇంచార్జ్ సెక్రటరీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ..క్షణికావేశంలో అనుకోని సంఘటనలు చేయడం ద్వారా ఖైదీలుగా ఇక్కడకు మీరు రావడం జరిగింది. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణను ఉపయోగించుకుని విడుదల అయ్యాక .. జీవితాన్ని సుఖంగా గడపడానికి ఇక్కడ నేర్చుకున్న స్వయం ఉపాధి శిక్షణ మీకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఖైదీలు తయారు చేస్తున్న వస్తువులను, వర్కుషాప్ లను కలెక్టర్, జడ్జి ఆశక్తి గా తిలకించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు మహాత్మ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి.. లు జయంతి సందర్భంగా వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పురుషుల కేంద్ర కారాగారం, ప్రత్యేక మహిళా కారాగారం పర్యవేక్షణాధికారులు కె.రాజేశ్వరరావు, కృష్ణవేణి, రాయలసీమ రేంజ్ రీజనల్ డైరెక్టర్ (ఆర్ ఎం ఓ) సివిల్ సర్జన్ వై. శ్రీనివాస రావు, సైకాలజిస్టు డా.సునీత, సమాచార శాఖ సహాయ సంచాలకులు వేణుగోపాల్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్స్, ఖైదీల సంక్షేమానికి కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతి నిధులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మహాత్మా గాంధీజి అడుగుజాడల్లో నడవాలి

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : ప్రతి ఒక్కరూ జాతిపిత మహాత్మా గాంధిజి అడుగుజాడల్లో నడవాలని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపీపీ నివాసంలో స్వాతంత్ర సమరయోధుడు మహాత్మ గాంధీ 155వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో జాతిపిత మహాత్మా గాంధీ అగ్రగణ్యుడని కొనియాడారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలని, సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలు అన్నారు. నాటికి నేటికి వన్నెతెరగని ఆదర్శమూర్తి ,అహింస, సత్యాగ్రహం, శాంతి, ప్రేమ మున్నగు భావాలను వజ్రాయుధముగా చేసుకుని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టిన కర్మయోగిగా ఎందరో నాయకులకు ఆదర్శ ప్రాయుడని ఆయన అభిప్రాయపడ్డారు. మహాత్ముల జన్మదిన వేడుకలను జరుపుకోవడం ప్రతి భారతీయుని బాధ్యత, అని వారి సిద్ధాంతాల పట్ల నమ్మకం కలిగి ప్రవర్తించాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి, జనార్దన్ రెడ్డి, గంగమ్మతల్లి మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, రమణయ్య , ఎంపీటీసీ సుబ్బరాయుడు, ఉప సర్పంచ్ రాజారెడ్డి, మైనార్టీ నాయకులు చాన్ బాషా , జాకీర్, వార్డు మెంబర్ సైమాన్, రవి ఆచారి, సభాపతి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ ఆశయాలు స్ఫూర్తిగా చేసుకుందాం : ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

విశాలాంధ్ర-కడప : జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్బంగా బుధవారం జిల్లా పోలీస్ కార్యాల యంలో జిల్లా ఎస్.పివి.హర్షవర్ధన్ రాజు జాతిపిత చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్.పి మాటాడుతూ అహింసనే ఆయుధంగా చేసుకుని బ్రిటిష్ వారిని ఎదిరించి, శాంతియుతంగా పోరాడి దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించి చరిత్రలోనే మహొన్నత వ్యక్తిగా, జాతిపితగా నిలిచారని కొనియాడారు. 40 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో బ్రిటిషర్లు దిగివచ్చి స్వాతంత్ర్యాన్ని ఇచ్చారన్నారు. మహాత్మా గాంధీని అందరూ ప్రేమగా "బాపూజీ" అని పిలుస్తారని, బాపూజీ భారత దేశంలోనే కాకుండా ప్రపంచ చరిత్రలోనూ తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. ప్రపంచ దేశాలకు గాంధీఇజం ఒక గొప్ప పాఠమయిందన్నారు. మహాత్మా గాంధీ చేసిన ఉద్యమాలు, సంస్కరణలు గుర్తుచేశారు. స్వదేశీ విధానం, గ్రామాల అభివృద్ధి, సమైక్యతా భావాన్ని గుర్తు చేసుకున్నారు. అలాంటి మహనీయుని ఆలోచనలు, ఆశయాలు అందరికి ఆదర్శప్రాయమని జిల్లా ఎస్.పి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) శ్రీ కె.ప్రకాష్ బాబు, ఏ.ఆర్ డి.ఎస్.పి మురళీధర్, ఆర్.ఐ లు వీరేష్, టైటస్, శ్రీశైల రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దీక్షను విరమింప జేసిన ముక్కా వరలక్ష్మి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మహా పుణ్యక్షేత్రం తిరుమలలో ఆరాచకుల వలన తిరుమల లడ్డూకు అపవిత్రం జరగకుండా పగడ్బందీగా గట్టి చర్యలు తీసుకుని తిరుమల పవిత్రతను కాపాడాలంటూ బుధవారం ఉదయం టోల్ గేట్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద సనాతన హైందవ ధర్మ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో కొనసాగిన రిలే నిరాహారదీక్ష వద్దకు తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి దీక్షా శిబిరం వద్ద వెళ్లి రిలే దీక్షల్లో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సనాతన ధర్మం బలోపేతమయ్యేలా భారతీయం ఉట్టి పడేలా దేవాలయాల పరిరక్షణ అందరి బాధ్యత అని పేర్కొన్నారు.దీక్ష విరమింపచేసే కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల మల్లిఖార్జున రెడ్డి, మహెంధర్ రెడ్డి, పిఎస్ వేణు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ బొమ్మకు వినతి పత్రాన్ని అందజేసిన కాంగ్రెస్

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యుడు అన్వర్ పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల, జిల్లా అధ్యక్షురాలు విజయజ్యోతి ఆదేశాల మేరకు బిజెపి నిరంకుశ పాలనను నిరసిస్తూ గాంధీజీకి వినతి పత్రం అందచేశారు.ఈ సందర్బంగా డాక్టర్ అన్వర్ మాట్లాడుతూ... అహింసే ఆయుధంగా స్వాతంత్ర్య సంగ్రామాన్ని నడిపించి జయించిన యోధుడు గాంధీజీ అన్నారు. అనేక సార్లు జైలు పాలైన అవిశ్రాంతంగా స్వాతంత్రం కోసం పోరాడి బ్రిటిష్ బానిసత్వం నుంచి భారత జాతికి విముక్తి కల్గించిన గొప్ప నాయకుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో బుడిగి శ్రీనివాసులు, మహమ్మద్, మస్తాన్, ముజాహిద్, సోహెల్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

6 రోజుల ఇస్లామీయ ధార్మిక శిక్షణ శిబిరం

విశాలాంధ్ర - సుండుపల్లె : 2 నుండి 7 వరకు ఇస్లామిక్ కోర్సు స్టూడెంట్స్ కోసం ప్రోగ్రామ్‌ను ప్రకటించింది దీనిలో తౌహీద్ మరియు సున్నత్, సూరాల తాజ్‌వీద్‌తో ప్రాక్టీస్ చేయడం,సూరాలను కంఠస్థం చేయడం, షరియా యొక్క ప్రాథమిక నియమాలు మరియు మసాయిలు బోధించడం, సీరత్-ఎ-రసూల్ ఇస్లామిక్ ఉత్తమమైన గుణాలు అంటే తల్లిదండ్రులతో,ఇరుగుపొరుగు వారితో వ్యవహరించే పద్ధతి అన్నా తమ్ముళ్లతో అక్క చెల్లెళ్లతో మసులుకొనే విధానాన్ని నేర్పడం జరుగుతుంది అలగె వ్యక్తిత్వ వికాసం జనరల్ నాలెడ్జ్ శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది.మన భారత దేశంలో శాంతి సుఖాలతో అందరితో ప్రేమ అభిమానంతో మసులుకునే విధంగా తీర్చిడం జరుగుతుందన్నారు. అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు జఫరుల్లాఖాన్ జామయి మరియు మహల్ అంజద్ భాష, సబ్జాన్ భాష,పయాజ్ ఖాన్ తొట్టి ఖాదర్ భాష తదితరులు పాల్గొన్నారు.

మరపురాని మహోన్నత మానవతామూర్తి గాంధీజీ

విశాలాంధ్ర-పులివెందుల: జాతిపిత మహాత్మాగాంధీ మరపురాని మహొన్నత మానవతామూర్తి అని వక్తలు కొనియాడారు. పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా బుధవారం మహాత్ముడి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీపిత సందేశాన్ని వక్తలు ప్రసంగాల్లో వివరించారు. మహాత్ముడికి నివాళులు అర్పించారు.

టిడిపి ఆధ్వర్యంలో..

పులివెందుల పట్టణంలో టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం గాంధీజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా స్థానిక పాత జూనియర్ కళాశాల సమీపంలోని గాంధీజీ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యవసాయం, సాగునీటి రంగాల అభివృద్ధితో, పునరుజ్జీవం చెందిన కులవృత్తులతో బలోపేతమైన గ్రామీణ ఆర్థికాభివృద్ధితో, ఆసరానందుకుంటున్నపేదల, పెద్దల చిరునవ్వులతో గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి ఆంధ్రప్రదేశ్ పల్లెలు ప్రతి రూపాలుగా నిలిచాయని శాసనమండలి సభ్యులు అన్నారు. గాంధీజీ సిద్ధాంతాలను, కార్యాచరణను జీవన విధానంలో భాగం చేసుకుని స్వీయ నియంత్రణ, అనుసరణలతో ముందుకు సాగడమే ఆయనకు మనమనిచ్చే ఘనమైన నివాళి అని రామగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో.. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో

బుధవారం మున్సిపల్ కమిషనరు రాముడు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ వైసీపీ ఇన్చార్జి వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్, వైస్ చైర్మన్ ఎస్ హఫిజుల్లాలు పాల్గొన్నారు. ఈ సందర్బంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశం స్వాతంత్ర్యం కోసం గాంధీ చేసిన కృషిని శ్లాఘించారు.అనంతరం స్వచ్ఛత హి సేవ 2024,కార్యక్రమంలోపారిశుధ్య కార్మికులను సన్మానించారు.

ఎస్‌బిఐ ఆధ్వర్యంలో.. పులివెందుల పట్టణంలో స్టేట్ బ్యాంకు

అసోసియేషన్, నెహ్రూ యువ కేంద్రం, స్నేహిత అమృత హస్తం సేవాసమితిల సంయుక్త ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్బంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం స్టేట్ బ్యాంకు (మెయిన్) నుండి పార్నపల్లి రోడ్ మీదుగా పూల అంగళ్ల వరకు నిర్వహించిన ర్యాలీ ని మునిసిపల్ కమీషనర్ రాముడు, స్టేట్ బ్యాంకు చీఫ్ మేనేజర్ శ్యామల్ రావు, లోకల్ సెక్రటరీ ఓబులేసు,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు ప్రారంభించారు. అనంతరం పార్నపల్లి బస్టాండ్ నుండి మెయిన్ రోడ్ లను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమం లో లోకల్ సెక్రటరీ లు వెంకట్ రామిరెడ్డి, రఫీ, సిబ్బంది విజయలక్ష్మి, ప్రతిభ, మౌనిక, రాఘవేంద్ర రెడ్డి, రఫీ, గంగాధర్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్‌టెక్నాలజీ కళాశాలలో..

"ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాల" లో "జాతి పిత మహాత్మా గాంధీ 155వ జయంతి " వేడుక జరిగింది. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.మాధవ , ఇతర అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు మహాత్మ గాంధీ గారి చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు. అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.మాధవ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జయంతిని మనమందరం అంతరాతీయ అహింస దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఏదైనా మంచి పనిని మనం ఒక్కరిగా కన్నా సామూహికంగా చేస్తే ఆ ప్రతిఫలం సమాజం మీద బాగా ప్రభావం చూపుతుందన్నారు. కార్యక్రమంలో జాతీయ సేవాపధకం అధికారులు డాక్టర్ జయమ్మ, డాక్టర్ నివేదిత, అధ్యాపకులు , అరుణ, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకిర్ బాషా, కె. సుబ్బారెడ్డి, ఎన్.వి. సుబ్బారెడ్డి మరియు పీ.డి డాక్టర్ రాజశేఖర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

వేంపల్లిలో.. వేంపల్లె కాంగ్రెస్ కార్యాలయంలో ఆ పార్టీ సీనియర్ నేత డాక్టర్ ఎన్ తులసిరెడ్డి ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ

సందర్భంగా మహాత్ముడి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. తులసిరెడ్డి మాట్లా డుతూ జాతిపిత మాహాత్ముడు విశ్వమానవుడు అన్నారు. ఆయన ప్రబోధించిన అచరించిన సత్యం, అహింస, సత్యాగ్రహం అనే ఆయుధాలు సార్వజనీనం, సార్వకాలీనం, సావ ప్రాంతాయన్నారు. గాంధీజీ స్ఫూర్తిగా గ్రామ స్వరాజ్యం కోసం ముందుకు నడవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్, ఉత్తన్న, రామకృష్ణ, బద్రి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 12 వ తేదీ వరకు దేవి శరన్నవరాత్రులు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండల కేంద్రంలోని విశ్వభారతి స్కూల్ సమీపంలో వెలసిన సర్వమంగళ దేవి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో నేడు అనగా 03-10-2024 గురువారం నుంచి 12-10-2024 శనివారం వరకు దేవి శరన్నవరాత్రులు ఉత్సవాలు ఘనంగా జరగనున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు ఓబులేశ్వరమ్మ చంద్రశేఖర్ రెడ్డి , ఆలయ ధర్మకర్తలు గొర్ల మోహన్ రెడ్డి గొర్ల భూదేవమ్మ , ఆలయ ప్రధాన అర్చకులు కొమ్మది శ్రీహరి స్వామి లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీహరి స్వామి మాట్లాడుతూ ప్రతిరోజు అమ్మవారికి, అయ్యవారికి అభిషేకాలు , పూజలు ,ప్రత్యేక అలంకరణలు అలాగే ప్రతిరోజు సాయంకాలం అమ్మవారికి కుంకుమార్చన , మహా మంగళ హారతి జరుగుతుందన్నారు. నేడు మొదటి రోజు అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు. కాబట్టి భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని మనవి. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



అనంతపురంలో త్రాగునీటి బోరును ప్రారంభించిన మంత్రి రాం ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండల పరిధిలోని అనంతపురం గ్రామం హరిజనవాడలో త్రాగునీటి నిమిత్తం నూతన బోరును రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా త్రాగునీటి కొరకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతోంది. ఎన్నో ఏళుగా నీటి ఎద్దడి నెలకొనడంతో గ్రామానికి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా జరుగుతోంది. చౌటుపల్లి హరిజనవాడకు సంబంధించి ఎలాంటి నీటి వనరులు లేవు. గతంలో ఉన్న బోరు ఎండిపోవడంతో నీటి సమస్యతో ఇబ్బందులు పడడం జరుగుతోంది. త్రాగునీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్న చౌటుపల్లి హరిజనవాడ గ్రామస్తుల సమస్యను తెలుసుకున్న రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అక్కడ త్రాగునీటి బోరు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. దీనికి ఒక శాశ్వత పరిష్కారం చూపే ఉద్దేశంతో మంత్రి స్వయంగా చొరవ తీసుకొని నూతన బోరు వేయించడం జరిగింది. సదరు బోరును బుధవారం అధికారులతో కలిసి మంత్రి ప్రారంభించారు. తమ హరిజనవాడ గ్రామ నీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన మంత్రికి ఈ సందర్భంగా గ్రామస్తులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల యువ నాయకులు మదన్మోహన్, కాంట్రాక్టర్ పాపయ్య, కావలి ఆంజనేయులు, సహదేవ, మణి, గంటా వెంకటకృష్ణ, ప్రసాద్, జనార్దన్ రెడ్డి, దేవానంద రెడ్డి, దండే శ్రీనివాసులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కేసీ కెనాల్‌లో ఇద్దరు పిల్లల గల్లంతు

విశాలాంధ్ర - మైదుకూరు : కేసీకెనాల్‌లో ఇద్దరు పిల్లలు గల్లంతయ్యారు, మైదుకూరు మున్సిపాలిటీ శాంతి నగరంకు చెందిన వారి గా గుర్తించారు. మధ్యా హ్నం మూడు గంటల సమయం నుంచి కనిపించని పిల్లలు బంధువుల ఇంటికి వెళ్లి ఉంటారని వెతికిన తల్లిదండ్రులు ఎక్కడ కనిపించక పోయారు. కేసీ కెనాల్ వెంబడి గాలింపు చేపట్టిన తల్లిదండ్రులు కేసీ కెనాల్ గట్టుపై పిల్లల బట్టలు ఉండడంతో కేసీ కెనాల్ వెంబడి గాలింపు చర్యలు చేపట్టారు. బద్వేల్ రోడ్డు కెసి కెనాల్ వద్ద యాసిన్ వయసు 10 సంవత్సరాలు మృతదేహాన్ని కనుగొన్న బంధువులు మరో పిల్లవాడు రఫీ కోసం పోలీసులు ఫైర్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. ఇద్దరు పిల్లలు గల్లంతు కావడంతో శాంతినగర్ వాసులు శోకసంద్రమైంది. మరో పిల్లవాడి మృతదేహం ను వెలికి తీసిన బంధువులు అనంతరం పోలీసులు విచారించి కేసు నమోదు చేసుకున్నారు.

మహాత్ముడి ఆశయాలను సాధిద్దాం:ఎంపీపీ జిల్లా పద్మావతమ్మ

విశాలాంధ్ర-గాలివీడు: జాతిపిత మహాత్మా గాంధీ ఆశయసాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చెయ్యాలని ఎంపీపీ జిల్లా పద్మావతమ్మ పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ శ్రీనువాసులుతో కలసి గాంధీజీ 155 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాపూజీ చూపిన శాంతి బాటలో పయనించాలన్నారు. అహింసా మార్గమే ప్రపంచ శాంతికి దోహదపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఈవోపీఆర్డీ శేఖర్ నాయక్,ఏవో జాబీర్,గోపనపల్లె సర్పంచ్ కేశవరెడ్డి,పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

గాంధీజీ సిద్ధాంతాలను ప్రజలందరూ ఆచరించాలి

విశాలాంధ్ర -రాజంపేట: గాంధీజీ సిద్ధాంతాలను ప్రజలందరూ తూచా తప్పకుండా ఆచరిస్తూ ముందుకు సాగాలని జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు టి. లక్ష్మీనారాయణటి, గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్ వి రమణ, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గణేష్ నాయుడు,డిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సి . సుధాకర్ లు తెలిపారు. మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా బుధవారం రాజంపేట లోని మహాత్మ గాంధి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు సంజీవ రావు, బాసినేని వెంకటేశ్వర్లు నాయుడు,తెలుగుదేశం నాయకులు శామీర్ భాష,అగ్రహారం సుధాకర్, వెంకట రాజంపేట సుధాకర్,న్యాయవాదులు రామాంజనేయులు, రమేష్ నాయుడు, కందుల వెంకట రమణ, ప్రముఖ కళా కారుడు న్యాయవాది కృష్ణ కుమార్ , ఎస్సీ సెల్ నాయకుడు వినోద్ కుమార్ పాల్గొన్నారు.

ఉపాధి హామీతో పేదల జీవితాలు వెలుగులు

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేదల జీవితాల్లో పెరుగులు నింపుతుందని ఒంటిమిట్ట ఉపాధి హామీ ఏపీవో శివశంకర్ రెడ్డి పేర్కొన్నారు. ఒంటిమిట్ట మండలంలో సర్పంచుల అధ్యక్షతన ఉపాధి స్వచ్ఛతహి సేవా కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈసీ అమృతవల్లి సర్పంచ్ సుజాత జూనియర్ అసిస్టెంట్ నాగమల్లేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వైవియూ ప్రతిష్టను దిగజారుస్తున్న ప్రభుత్వం

లైంగిక ఆరోపణలు ఉన్న వారికే పదవులా..!

వైవియును అమ్మకానికి పెట్టిన కృష్ణారెడ్డి :ఏఐఎస్ఎఫ్ ఆందోళన

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప జిల్లాలోని యోగి వేమన విశ్వవిద్యాలయం కు లైంగిక ఆరోపణలు ఉన్న వ్యక్తులనే ఉన్నత పదవులలో నియమిస్తూ యోగి వేమన విశ్వవిద్యాలయ ప్రతిష్టను దిగజార్చడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఉందని అఖిలభారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్)జిల్లా కార్యదర్శి జి వలరాజు తెలిపారు. బుధవారం గాంధీ విగ్రహం ఎదుట లైంగిక వేధింపులకు పాల్పడిన ఇంచార్జ్ వి సి గా ఉన్న కృష్ణారెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. గత ప్రభుత్వం ఉన్నత విద్యను విశ్వవిద్యాలయాలను నాశనం చేసిందని ఒకవైపు ప్రభుత్వ పెద్దలు మాట్లాడుతూనే మరోవైపు గత ప్రభుత్వంలో అవినీతి అక్రమాలకు లైంగిక వేధింపులకు పాల్పడిన వారిని ఉన్నత పదవులలోని నియమిస్తూ వైవియు ప్రతిష్ట దిగజారుస్తుందన్నారు. ఇంచార్జ్ ఇన్ ఛార్జ్ విసిగా ఉన్న కృష్ణారెడ్డికి తోడుగా లైంగిక ఆరోపణలు ఉన్న వ్యక్తిని ఇన్చార్జ్ రిజిస్టార్‌గా నియమించుకున్నారన్నారు ఎమ్మెల్యేలు మంత్రులు చెప్పారని కృష్ణారెడ్డి డబ్బులు తీసుకుని రిజిస్ట్రార్ ను నియమించారని వారు ఆరోపించారు. యోగి వేమన విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు, ఎలాంటి విలువలతో పాఠాలు చెపుతారో సమాధానం చెప్పాలని, యూనివర్శిటీలో ప్రతి క్లాస్‌కు రామ ప్రసాద్ రెడ్డి కామ పాఠాలు చెప్పేవారు అనేది అందరికీ తెలుసు, ఆ సందర్భంగా 2011లో మహిళా పిహెచ్డి స్కాలర్ విద్యార్థినిల పట్ల, ఆయన లైంగిక కార్యకలా పాల వల్ల ఆయనపై ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ వేయడం, భవిష్యత్తుల రాజ్యాంగ ఏవి కేటాయించకూడదని, నిర్ణయించారు. కానీ ఇన్చార్జి వీసీ కృష్ణారెడ్డి తమ తప్పును కప్పికొచ్చు కోవడానికి ఇన్చార్జి రిజిస్టర్‌గా రాంప్రసాద్ రెడ్డిని నియమించడం, యోగి వేమన ప్రతిష్టలు దిగజార్చుడమైనన్నారు. కాబట్టి వర్సిటీలో కామాంధులకు పదవులు అప్పజెప్పడాని వ్యతిరేకిస్తూ విద్యార్థుల తరఫున పోరాటం చేస్తామన్నారు. విద్యాశాఖ మంత్రి, ఆలోచించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు కే శివ శంకర్ జి వలరాజు, నగర అధ్యక్ష కార్యదర్శులు అకిరానంద్, తేజ ,చంద్ర ,ఈశ్వర్ రెడ్డి, ఫాహిద్ ,మస్తాన్, శమంత్, గణేష్ ,రాజేష్, అరుణ్, షరీఫ్ పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా అహింసా సత్యాగ్రహం అనే సిద్ధాంతాలతో విజయం సాధించి దేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులను స్మరించుకోవడం మన కర్తవ్యమని ఇండియన్ రెడ్‌క్రాస్ స్పెషల్ ఆఫీసర్ జి.శివశంకర్‌రెడ్డి వెల్లడించారు. బుధవారం గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. స్వాతంత్ర్యానికి ముందు తరువాత ఆణిముత్యాల్లాంటి నాయకులు ఉన్నారు కాబట్టే దేశం అభివృద్ధి చెందిందని ఇలాంటి నాయకులను స్మరించుకోవడం మన అదృష్టమన్నారు. ప్రతి యువత వారి మార్గదర్శకాలను అనుసరించి రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఇప్పటికి 71సార్లు తను రక్తదానం చేయడం జరిగిందని అలాగే యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బందితో పాటు సందర్శకులు పాల్గొన్నారు.

బ్రెయిన్ స్ట్రోక్ తో ప్రభుత్వ అధికారి మృతి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో పనిచేస్తున్న ఎపిఎం మంచాల రవికుమార్ (55) బ్రెయిన్ స్ట్రోక్‌తో బుధవారం గాంధీ జయంతి రోజున ఆకస్మికంగా మృతి చెందారు.చాలా కాలంగా వెలుగు కార్యాల యంలో పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారు. టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి మృత దేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు.అన్ని విధాలా సహయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. వెలుగు సిబ్బంది మల్లిఖార్జునరాజు, ఆర్ముగం, రామాంజనేయరెడ్డి, తుపాకుల సుబ్బరాయుడు, వంకాయ మహేష్,హరి,దాము, లక్ష్మినారాయణ, యానిమేటర్లు, మహిళా సంఘాల గ్రూప్ లీడర్లు తదితరులు శోక సముద్రంలో మునిగి పోయారు.ఉంగరాల నగర్ లో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతునికి భార్య విక్టోరియా,ముగ్గురు ఆడ పిల్లలు ఉన్నారు.ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడంతో భార్య,పిల్లలు భోరున విలపిస్తున్నారు. చూపరులను కలిసి వేసింది.

పోరుమామిళ్లలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పట్టణంలోని మేజర్ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ యనమల సుధాకర్ ఆధ్వర్యంలో 155 వ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పంచాయితీ కార్యాలయం ఆవరణలోని మహాత్ముడు విగ్రహానికి, గాంధీ సర్కిల్‌లోని గాంధీజీ విగ్రహానికి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా మేజర్ పంచాయితీ సర్పంచ్ సుధాకర్ మాట్లాడుతూ... గాంధీజీ గుజరాత్ లోని ఫోర్ బందర్ లో అక్టోబర్ 2వ తేదీన జన్మించారని అన్నారు. బారిష్టర్ డిగ్రీని 1891లో ఇంగ్లాండ్ లో పూర్తి చేశారు అన్నారు. అహింస అనే ఆయుధం ద్వారా బ్రిటిష్ పాలకులను తరిమికొట్టి మన దేశానికి స్వాతంత్రం అందించడంలో ప్రముఖపాత్ర పోషించిన వీరుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి శెట్టెం ప్రతాప్,సీతా వెంకట సుబ్బయ్య, రామ సుబ్బారావు, దర్వేష్,పిన్నెం ప్రసాద్, బాబు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి

విశాలాంధ్ర- కడప కలెక్టరేట్ : భారతదేశ స్వాతంత్ర్యానికి తన ప్రాణాన్ని పణంగా పెట్టి అహర్నిశలు కృషిచేసిన జాతిపిత వగాంధీ 150వ జయంతిని జరుపుకోవడం సంతోషంగా ఉందని డీసీసీ ప్రెసిడెంట్ ఎన్‌డి విజయజ్యోతి, నగర అధ్యక్షులు అఫ్జల్‌ఖాన్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం గాంధీ 155వ జయంతి సందర్భంగా కడప నగరంలోని వన్‌టౌన్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయజ్యోతి మాట్లాడుతూ గాంధీ జయంతి జరుపుకోవడం దేశానికే గర్వకారణమన్నారు. మహాత్మాగాంధీ విగ్రహానికి ప్రస్తుతం కేంద్ర విధానాలను వ్యతిరేకిస్తూ వినతిపత్రం సమర్పించారు.నగర అధ్యక్షుడు అఫ్జల్‌ఖాన్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం దేశాన్ని తిరోగమనంలో నడిపిస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రతి ఒక్కరు గాంధీ మార్గాన్ని అనుసరించినప్పుడే దేశం ఎంతో అభివృద్ధి చెంది సుభిక్షంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండి జకరయ్య, సలావుద్దీన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సునీల్‌కుమార్, మహిళా నాయకురాళు సుజాతారెడ్డి, పిడి సంజయ్‌కాంత, సంతోషమ్మ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా అల్పాహారం పంపిణీ

విశాలాంధ్ర -రాజంపేట: మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి భారతరత్న లాల్ బహుదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా ఎల్ఐసి యూనియన్ నాయకులు ఆర్య వెంకటసుబ్బయ్య నాయుడు ఆర్థిక సహకారంతో రాజంపేట పాత బస్టాండ్ లో బుధవారం అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల పార్లమెంటు జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు హాజరై అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి యూనియన్ నాయకులు ఆరె. వెంకటసుబ్బయ్య నాయుడు, బిజెపి ఓబీసీ మూర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి వి వి రమణ, పార్లమెంటు నాయకులు తోట నగేష్, పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.సూర్య చంద్ర,పట్టణ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, బిజెపి నాయకులు రమణారెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

జాతిపిత మహాత్మ గాంధీకి ఘన నివాళి : టిడిపి రూరల్ అధ్యక్షుడు

విశాలాంధ్ర-రాజంపేట: గాంధీ జయంతి సందర్భంగా బుధవారంపట్టణంలోని గాంధీ విగ్రహానికి టీడీపీ రూరల్ అధ్యక్షులు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, టిడిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గన్నే సుబ్బనసయ్య నాయుడు మాట్లాడుతూ అహింసా మార్గంలో పోరాటం చేసి దేశానికి స్వాతంత్రం తెచ్చిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అని అన్నారు. అహింస,శాంతియుత మార్గంలో ఉద్యమించి బ్రిటీష్ వాళ్ళను దేశం నుంచి తరిమేశారని గుర్తు చేశారు.ప్రతి ఒక్కరూ గాంధీ మార్గంలో పయనిస్తే ఈ దేశం శాంతి యుత దేశంగా మారుతుందన్నారు.భావితరాలు కూడా గాంధీజీ మార్గంలో పయనించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెదేపా ప్రధానకార్యదర్శి అబూబకర్ మండెం, డీలర్ల సంఘం అధ్యక్షుడు చుండు సుధీర్,పట్టణ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె కరీం, కొల్లి రెడ్డెయ్య,రమేష్,పాల ప్రకాష్,కొమ్మి సాంబశివయ్య, సునీల్,రసూల్,మల్లికార్జునరెడ్డి పెంచలయ్య, ప్రసాద్ మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ఘనంగామహాత్మా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండల పరిధిలోని బిజెపి కార్యాలయంలో మంగళవారం గాంధీ జయంతి వేడుకలను బిజెపి మండల అధ్యక్షులు బాలరాజు శివరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారు గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆర్ఎస్ఎస్ కండ కార్యనిర్వాహక్ వేణుగోపాల్ రాజు మాట్లాడుతూ అహింస పద్ధతిలో స్వాతంత్రాన్ని తీసుకువచ్చిన వ్యక్తి అని మహాత్మా గాంధీని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఒంటిమిట్ట మండల మాజీ అధ్యక్షులు పాటూరు గంగిరెడ్డి, లాయర్ రామదాసు, భాను ప్రకాశరాజు, ఎస్ వి ప్రతాపరెడ్డి, నాగరాజు, రవి, కత్తి నరసింహులు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజంపేట ప్రెస్ క్లబ్ తరపున ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ

విశాలాంధ్ర -రాజంపేట: జాతిపిత మహాత్మా గాంధీ ప్రపంచంలోని ప్రతి దేశానికి అహింసా మార్గాన్ని నిర్దేశించిన మహా నాయకుడని, ఆయన అడుగుజాడలు అహింసా మార్గాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని గౌరవ అధ్యక్షులు ఇండ్లూరి వెంకటరెడ్డి, రాజంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బచ్చోటి భాస్కర్, ప్రధాన కార్యదర్శి మందా శివయ్య అన్నారు.జాతిపిత మహాత్మాగాంధీ 156 వ జయంతి సందర్భంగా బుధవారం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నటువంటి బాలింతలకు, వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఓబులేసు, శివయ్య నాయుడు, కోశాధికారి సునీల్, కార్య నిర్వాహక కార్యదర్శులు జి.వి.పి.ఆర్.కె రాయలు, శ్రీహరి, నరసింహ, చామంచి వెంకటసుబ్బయ్య, దుర్గయ్య, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డు మరింత బాధ్యతను పెంచింది

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : వయస్సు మీద పడిన వృద్ధులకు పదేళ్లుగా సేవ చేస్తూ బృంద వృద్ధాశ్రమాన్ని నడుపుతున్న అట్లూరి బాలసుబ్బయ్యకు ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డుతో పాటు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గత పదేళ్లుగా వృద్ధులకు సేవ చేయడమనేది గొప్పవరమన్నారు.బాలసుబ్బయ్య మాటాడుతూ న్యాయశాఖ అధికారులతో పాటు జిల్లా స్థాయి అధికారులు పలుదఫాలుగా వృద్ధాశ్రమాన్ని పరిశీలిస్తున్నారని వారి సూచనలు, సలహాల మేరకు వృద్ధులకు అన్ని విధాలుగా సౌకర్యాలుకల్పిస్తూ మన్ననలు పొందుతున్నారన్నారు.

పోలీస్ స్టేషన్ లో మహాత్ముడికి నివాళులు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : స్థానిక పోలీస్ స్టేషన్ లో 155 వ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిఐ శ్రీనివాసులు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి కొబ్బరి కాయ కొట్టి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఈరోజు మన జాతిపిత మహాత్మాగాంధీ 155 వ పుట్టినరోజుని, దేశ వ్యాప్తంగా అందరమూ పండుగలాగ జరుపుకోవడం జరుగుతోంది అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్ళు దుర్గా ప్రసాద్, శ్రీనివాసులు రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సత్యం, అహింసలను ప్రపంచానికి చాటిన మహాత్ముడు గాంధీ :మంత్రి మండిపల్లి

విశాలాంధ్ర-రాయచోటి : మహాత్మా గాంధీ ప్రపంచంలోని ప్రతి దేశానికి అహింసా మార్గాన్ని నిర్దేశించిన మహా నాయకుడని, ఆయన అడుగుజాడలు అహింసా మార్గాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి మంత్రి వివిధ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూమహాత్మా గాంధీ చూపించిన బాటలోనే ప్రజలందరూ నడవాలని కోరారు. జాతిపిత ఆదర్శాలను ఆదర్శంగా తీసుకున్న ప్రధానమంత్రి మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలను అమలు చేస్తూ దేశాన్ని, రాష్ట్రాన్ని స్వచ్ఛంగా ఉంచేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. పౌరులందరూ కూడా స్వచ్ఛత కార్యక్రమాలలో భాగస్వాములై స్వచ్ఛ పట్టణాలు గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని మంత్రి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ కార్మికులకు 3 సెంట్లు స్థలం ఇప్పించి, ఇండ్లు కట్టించి ఇస్తాం

పారిశుద్ధ కార్యక్రమాలలో పనిచేస్తున్న కార్మికులను జాతిపిత మహాత్మా గాంధీ స్ఫూర్తిగా గౌరవించడం అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం రాయచోటి పట్టణం నందలి పిసిఆర్ కన్వెన్షన్ హాల్లో మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో మంత్రి చేతుల మీదుగా 250 మంది మున్సిపల్ కార్మికులకు వస్త్రాలు, పాదరక్షల పంపిణీ చేశారు. మంత్రి స్వంత నిధులతో రాయచోటి మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు ఒక జత బట్టలు, ఒక జత చెప్పులు అందజేశారు.తమ తండ్రి గారి పేరు మీద ఏర్పాటు చేసిన ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలను అమలు చేస్తున్నా మన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో రాయచోటి బిడ్డగా మంత్రిగా వున్నాను కాబట్టి కార్మికుల సమస్యలను తీర్చడానికి కృషి చేస్తానని చెప్పారు. రాయచోటి పరిధిలోని మునిసిపల్ కార్మికులకు 3 సెంట్లు స్థలం ఇప్పించి, ఇండ్లు కట్టించి ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు.విజయవాడ బుడమేరు వరద సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా నుంచి వెళ్లిన మున్సిపల్ కమిషనర్, పారిశుద్ధ కార్మికులకు ప్రత్యేకంగా శాలువా మెమెంటోతో ప్రశంస పత్రాన్నిఅందజేశారు.

ప్రజా దర్బార్ ప్రజలకు వరం : ప్రజా దర్బార్ ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం చిన్నమండెం మండలం, బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలు విన్నవించేందుకు అధిక సంఖ్యలో ప్రజా దర్బార్ కు తరలివస్తున్నారు. ఉదయం 6:00 గంటలకే మంత్రి ఇంటి దగ్గరికి చేరుకొని వినతి పత్రాలతో బారులు తీరారు. మంత్రివర్యులు ప్రతి సమస్యను ఓర్పు సహనంతో విని సమస్యలు పరిష్కరించేందుకు బాధితులకు హామీ ఇచ్చారు.

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అహింస, శాంతి అనే ఆయుధాలను ఉపయోగించి ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టి స్వాతంత్ర కాంక్షను నిజం చేసిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఏవో మల్లికార్జున రావు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు దస్తగిరి, రామ జ్యోతి ఉపాధి ఏపీ, హరి ప్రసాద్, ఈసీ జగన్మోహన్ రెడ్డి సచివాలయం సిబ్బంది, సచివాలయం శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేయాలి: ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: జాతిపిత మహాత్మా గాంధీజీ ఆశయ సాధనకు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు కృషి చేయాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో బుధవారం నిర్వహించిన మహాత్మా గాంధీజీ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుడిని ఎన్నడూ మరవరాదన్నారు ఈ సందర్భంగా ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ మొక్కలు నాటి నీరు పోశారు అలాగే ట్రిపుల్ ఐటీ లో రూ 40 కోట్లతో నిర్మిస్తూ అర్ధాంతరంగా ఆగిపోయిన ఆడిటోరియం భవన నిర్మాణాలను ఎమ్మెల్సీ పరిశీలించారు. ఈ విషయమై ఆయన పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఈఈతో మాట్లాడారు. ఆడిటోరియం భవన నిర్మాణాల పూర్తికి మంత్రి నారా లోకేష్ ద్వారా నిధులు ఇప్పించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్త ఏవో రవికుమార్ అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్ విద్యార్థుల సంక్షేమ అధికారి వెంకటేష్ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త దీప్తి వేంపల్లి ఎంపీటీసీ మాజీ సభ్యుడు జీవీ రమణ,తెదేపా నేతలు మైసూరా రెడ్డి ఏమిరెడ్డి కృష్ణారెడ్డి భాను కిరణ్ పాల్గొన్నారు.

కమలాపురంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి

విశాలాంధ్ర-కమలాపురం : స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి నగర చైర్పర్సన్ మోపూరి మేరీ. నగర కమిషనర్ పి జగన్నాథం మహాత్మా గాంధీ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ క్విట్ఇండియా ఉద్యమం ప్రారంభించి బ్రిటీష్ పాలన నుండి విముక్తి కోసం భారతదేశం యొక్క పోరాటం పట్ల ఆయన అహింసా విధానాన్ని గుర్తు ప్రతి భారతీయులు పౌరులు గుర్తు చేసుకోవాలన్నారు. ఆయన స్ఫూర్తి మనకు స్వేచ్ఛ కలిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ అధికారులు తెలుగుదేశం వార్డ్ కౌన్సిలర్ బాబుల్ షఫీ పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అస్వస్థకు గురైన బాధితులకు అండగా ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి

బాధితులను పరామర్శించిన దేవగుడి యూత్ నాయకులు నాగేశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర-జమ్మలమడుగు : పట్టణంలోని నేతాజీ నగర్కు చెందిన 25 మంది కలుషిత తాగునీరు తాగడంతోఅస్వస్థకు గురై ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. ఆ సమాచారం అందుకున్న ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి వెంటనే స్పందించి బాధితులకు అండగా నిలిచారని కూటమి నాయకులు దేవగుడి యూత్ నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జమ్మలమడుగు పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను దేవగుడి యూత్ నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకుడు పరామర్శించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జమ్మలమడుగు పట్టణంలోని నేతాజీ నగర్ కు చెందిన 25 మంది కలుషిత త్రాగునీరు తాగడం వలన అస్వస్థకు గురయ్యారని డాక్టర్లు తెలిపారన్నారు. అలాగే ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సొంత నిధులతో మెరుగైన చికిత్సను అందిస్తున్నారన్నారు. ఐసీయూలో ఉన్న రోగులకు మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లను నాగేశ్వర్ రెడ్డి కోరారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ఎలాంటి ప్రాణాపాయస్థితి లేదన్నారు. ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి జమ్మలమడుగు మున్సిపల్ అధికారులను సైతం త్రాగునీరును వెంటనే పరీక్షలు చేయాలని ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమంలో గోనా పురుషోత్తం రెడ్డి, జనసేన కోఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున,కౌన్సిలర్ శివారెడ్డి, డాక్టర్ కిరణ్ కుమార్,మిట్రీ శివ, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రాయశ్చిత్త దీక్షను పల్లె పల్లెకు తీసుకెళ్లాలి :జనసేన కోర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున

విశాలాంధ్ర - జమ్మలమడుగు : సనాతన ధర్మ పరిరక్షణ కోసం ప్రాయశ్చిత్త దీక్షను పల్లెపల్లెకు తీసుకెళ్లాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారని జమ్మలమడుగు జనసేన పార్టీ కో ఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున తెలిపారు. బుధవారం జమ్మలమడుగు పట్టణంలో నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు.ముందుగా పట్టణంలోని నారపుర వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి అంభాభవాని దేవాలయం, ఆంజనేయస్వామి దేవాలయం, అమ్మవారి శాల మీదుగా తిరిగి నారాపుర వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గరికి భజనతో వైభవంగా చేరుకున్నారు. అనంతరం నల్లంశెట్టి నాగార్జున మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షణ కాంక్షించే ప్రతీ ఒక్కరూ ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. అన్ని మతాలు సమానమే, ప్రతి మతంలో సంకల్పంచే అనుకున్న కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోయే స్వభావం గల నేతలు ఉంటారన్నారు.హిందు మతంలో ఆధునిక సమాజంలో సనాతన ధర్మాలను నేటి యువతకు తెలిపేలా మన జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బాధ్యత చేపట్టారన్నారు. కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు వనం గురు కుమార్, ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రముఖ్ మేడికుర్తి ఆదినారాయణ,జనసేన నాయకులు ధర్మల్ సుబ్బు, ముద్దనూరు కిరణ్ రాయల్, పవన్ కుమార్,మహబూబ్ బాషా, నరసింహ,వినయ్ కుమార్,ఉదయ్, బిజెపి నాయకులు,వెంకటేశు, దాసయ్య నరసింహరాజు, పామలేటి, జనసైనికులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాత్ముడి ఆశయాలకు అనుగుణంగా పనిచేద్దాం

- ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పిలుపు

విశాలాంధ్ర-మదనపల్లె: మహాత్ముడి ఆశయాలకు అనుగుణంగా పనిచేద్దామని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పిలుపునిచ్చారు. గురువారం జాతిపిత జయంతిని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయం నందు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి,కమిషనర్ ప్రమీల,కౌన్సిలర్లు షేక్ షబానా,కొండుపల్లి ప్రసాద్ బాబు, కరీముల్లా, రేణుకమ్మ,సుగుణ ఆంజనేయులు,కో -ఆప్షన్ మెంబర్ శారద రెడ్డి,ఖాజా హుస్సేన్ టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యం,అహింస మార్గాల ద్వారా ఏదైనా సాధించవచ్చునని గాంధీజీ నిరూపించారన్నారు. స్వచ్ఛమైన భారతదేశాన్ని చూడాలన్నదే ఆయన లక్ష్యమని,అందుకు అనుగుణంగా ప్రధాని నరేంద్ర మోడీ,ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తున్నారన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమం ద్వారా పారిశుద్ధ్య కార్మికులు నిర్విరామంగా పరిసరాల పరిశుభ్రతపై సాధించారన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేని ఆయన కొనియాడారు. అనంతరం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను పూలమాలలు,శాలువాలతో సన్మానించారు.

మిట్స్ లో గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లో గల మదనపల్లి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లి నందు గాంధీ జయంతి వేడుకల ను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ ప్రదీప్ కుమార్ మహాత్మ గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. గాంధీ జయంతి నేపథ్యంలో మన జాతిపిత ఆచరించిన సిద్ధాంతాల గురించి మననం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. కార్యక్రమం లో డాక్టర్ పృథ్వి రాజ్, యెన్ ఎస్ ఎస్ వాలెంటీర్స్ , మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశుభ్రంగా ఉంచుకోవాలి :మాడెం సుధాకర్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఇళ్లు, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని టీడీపీ నాయకులు మాడెం సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. దొరసాని పల్లె గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛత సేవా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాడెం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రామ్మోహన్ రెడ్డి, పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

జైలును సందర్శించిన 11 అదనపు జిల్లా జడ్జి

విశాలాంధ్ర- పీలేరు : గాంధీ జయంతిని పురస్కరించుకొని పీలేరు కర్మాగారాన్ని ముఖ్య అతిథిగా 11వ అదనపు జిల్లా జడ్జి ఏ మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి మాటలాడుతు ప్రతి ఒక్క పౌరులు మరియు ఖైదీలు గాంధీ యొక్క అడుగుజాడలలో నడవాలని, వారి యొక్క త్యాగాలఫలితాలే, నేడు మన సమాజం గర్విస్తోందని, వారి యొక్క నాయకత్వమే, నడవడికే నేడు ప్రపంచమంతా, రెండవ తేదీన గాంధీ జయంతి ఘనంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. అలాగే కర్మాగారంలో ఉన్న ఖైదీలతో ప్రతి ఒక్కరితో మాట్లాడుతూ, వారి యొక్క సమస్యలను మరియు కర్మాగారంలో పరిసర ప్రాంతాలని, భోజనశాలను, పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పీలేరు అర్బన్ ఎస్.ఐ. బాలకృష్ణ, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, న్యాయవాది సౌకత్ అలీ పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: స్థానిక రామేశ్వరి బాలబాలికల గ్రంథాలయంలో బుధవారం జాతి పిత మహాత్మాగాంధీజీ 155వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి విశ్రాంత హెడ్మాస్టర్ రాజశేఖర్ రాజు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజి అహింస అనే ఆయుధంతో స్వాతంత్ర్యం వచ్చేందుకు కృషి చేశారన్నారు. సత్యాగ్రహం పోరాటంలో పాల్గొన్నారని, అనేక మార్లు జైలు శిక్ష అణుభవించారని, వారి త్యాగాలకు మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందనిఅన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ప్రతాపుడు, గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్, పి.రాంబాబు, శ్రీనివాసులు రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు 134వ శరన్నవ రాత్రి ఉత్సవాలను సంబందముగ ఆలయాల వద్ద ఏర్పాట్లను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పరిశీలించారు. స్థానిక అగస్త్యేశ్వర ఆలయం, అమ్మవారి శాల, ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం, రాజరాజేశ్వరి ఆలయం వద్ద భక్తుల దర్శనం ఏర్పాట్లను ఆలయ కమిటి సభ్యులను అడిగి తెలుసుకున్నారు. సీపీ కెమెరాల పనితీరు గురించి ఆరా తీశారు. దసరా ఉత్సవాల సంధర్భంగా ప్రొద్దుటూరులో బందోబస్తు ఏర్పాట్ల గురించి డీఎస్పీ భక్త వత్సలం తగిన సూచనలు, సలహాలు అందజేశారు.

గోల్డెన్ వ్యాలీలో ప్రిన్సిపాల్, డైరెక్టర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ల నియామకం

విశాలాంధ్ర-మదనపల్లె:- కురబలకోట మండలం అంగళ్ల సమీపంలోని గోల్డెన్ వాలీ ఇంజనీరింగ్ కళాశాలలో 2024 సెప్టెంబర్ 23న ఐఐటి రూర్కీ లో మెకానికల్ అండ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ లో డాక్టరేట్ డిగ్రీ పొందిన డాక్టర్ నారాయణ స్వామి ని ఇంజనీరింగ్ ప్రిన్సిపల్ గా నియమించడం జరిగింది. అసిస్టెంట్ మరియు అసోసియేట్ ప్రొఫెసర్ గా అనుభవం, అంతర్జాతీయ ప్రచురణలు మరియు పేటెంట్లు కలిగిన నారాయణస్వామి మాట్లాడుతూ మెరుగైన విద్య మరియు వినూత్నమైన టెక్నాలజీతో విద్యార్థులకు అందించడమే మా గోల్డెన్ వ్యాలీ ధ్యేయమని అన్నారు. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ లో పాపులేషన్ స్టడీస్ అండ్ సోషల్ వర్క్ విభాగంలో డాక్టరేట్ పొంది ఏపీ సెట్ అర్హత సాధించి మూడు పోస్ట్ డాక్టరేట్ ఫెలోషిప్స్ సాధించిన డాక్టర్ బి రవీంద్ర ని అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ గా నియమించడం జరిగింది. 13 సంవత్సరాల అనుభవం కలిగి ఆఫ్రికా లోని ఇతోపియా దేశంలో సోషల్ విభాగంలో ప్రొఫెసర్ గా మరియు అంతర్జాతీయ జర్నల్ ఎడిటోరియల్ బోర్డు మెంబర్ గా ఎన్నికై పాజెక్ట్ డైరెక్టర్ గాను చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ కళాశాలని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికై కృషి చేస్తామన్నారు. ఎంబీఏ విభాగంలో డాక్టరేట్ పొందిన డాక్టర్ మధుసూదన్ ని ఎంబీఏ వైస్ ప్రిన్సిపల్ గా 12 సంవత్సరాల అనుభవం కలిగి యుజిసి నెట్ మరియు ఏపీసెట్లో అర్హత సాధించిన మధుసూదన్ మాట్లాడుతూ ఎం. బి. ఏ విభాగాన్ని ఆధునిక పంతాలో నడిపిస్తామని పేర్కొన్నారు. బీటెక్ జె.యన్.టి.యు.ఎ లో బి.టెక్ మరియు విక్రమ సింహపురి యూనివర్సిటీ నుండి ఎంబీఏ పూర్తిచేసిన డి నవీన్ ను అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ శ్రీ ఎన్వీ రమణారెడ్డి మాట్లాడుతూ ఈ కొత్త బృందంతో కళాశాల లోని భోదన, భోదనేతర మానవ వనరులని సక్రమంగా వినియోగించి కళాశాలని మెరుగైన దిశలో, నాణ్యమైన విద్య మరియు వినూత్నమైన టెక్నాలజీతో ముందుకు తీసుకెళ్లగలరని విశ్వాసం వ్యక్తపరిచారు.

మున్సిపల్ గెజిట్ ప్రకారమే వసూలు చేయాలి

టీడీపీ నాయకులు ప్రవీణ్‌కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: దసరా ఉత్సవాల సంధర్భంగా ప్రజలకు వినోదాన్ని అందించేందుకు ఏర్పాటుచేసే ఎగ్జిబిషన్ నిర్వాహకులు మున్సిపల్ గెజిట్ ప్రకారమే రుసుము వసూలు చేయాలని టీడీపీ నాయకులు ప్రవీణ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. టీబీ రోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఎగ్జిబిషన్ నిర్వాహకులు మున్సిపాల్టీకి బకాయి పడ్డ డబ్బును ఆర్.ఆర్ యాక్ట్ పెట్టి వారి ద్వారా డబ్బులు వసూలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఎగ్జిబిషన్‌ను దక్కించుకున్న కాంట్రాక్టర్‌కు సైతం తేదేపా ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురాకుండా గెజిట్‌లో పొందుపరిచిన రేట్లనే ప్రజల వద్ద నుండి వసూలు చేయాలన్నారు. అధిక రేట్లకు వసూలు చేస్తే నేను ఎగ్జిబిషన్ వద్ద ఆందోళన చేయాల్సి వస్తుందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి తన స్థాయి మరిచి మాట్లాడుతున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబుపై, టీడీపీ ప్రభుత్వంపై విమర్శలు చేసే స్థాయి రాచమల్లుకు లేదని ఇది గమనించుకొని మాట్లాడితే బాగుంటుందని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో పద్మనాభ రెడ్డి, దస్తగిరి పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పీలేరు : పీలేరు పంచాయతీ కార్యాలయంలో జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం పంచాయతీ సర్పంచ్ హబీబ్ ఆధ్వర్యంలో జరిగింది. బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్యాన్ని తీసుకురావడంలో మహాత్ముని కృషి మరువలేనిదని టీడీపీ శ్రేణులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధి కోటపల్లి బాబురెడ్డి,టీడీపీ పీలేరు పట్టణ అధ్యక్షులు దళ వాయి సురేష్ కుమార్ రెడ్డి అలియాస్ (కంచి సూరి) రాష్ట్ర బిసి నాయకులు పురం రామ్మూర్తి, ప్రముఖ నాయకులు కొత్తపల్లి శ్రీనాథ రెడ్డి, పాలిశెట్టి సురేంద్ర షామియాన జయన్న, రమణా రెడ్డి,నల్లారి రియాజ్, ఫైరోజ్, కటారి సురేష్ నరేష్ రెడ్డి, షౌకత్అలీ,రెడ్డి ముని, చెన్నారెడ్డి కాలనీ హరి,కాలేష, రమణ, మరియు వార్డు సభ్యులు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

కొండా సురేఖ వ్యాఖ్యలు సరికాదు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలంగాణ రాష్ట్ర వరంగల్ ఈస్ట్ ఎమ్మెల్యే, అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కడప జిల్లా అక్కినేని నాగార్జున యువశక్తి జిల్లా ప్రెసిడెంట్ సల్లం రవిశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంధర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ ఆమె భర్త జీవిత చరిత్రను సినిమా తీసిన విశయం మరచిపోవద్దు అని, రాజకీయాలకు దూరంగా ఉండే సినీ ప్రముఖుల జీవితాలని, మీ ప్రత్యర్థులని విమర్శించేందుకు వాడుకోకండి, దయచేసి సాటి మనుషుల వ్యక్తిగత విశయాలని గౌరవించండి అని, బాధ్యత గల పదవిలో ఉన్న మహిళగా మీరు చేసిన వ్యాఖ్యలు, మా కుటుంబం పట్ల మీరు చేసిన ఆరోపణలు పూర్తిగా అసంబద్ధం, అబద్ధం అని, తక్షణమే మీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని కోరారు.

మున్సిపల్ టీచర్ల సమస్యల పరిష్కరించండి

విశాలాంధ్ర- మదనపల్లె : సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న మున్సిపల్ టీచర్ల సమస్యల ను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం యూటిఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు.. రాష్ట్ర, జిల్లా, పట్టణ నాయకులు మదనపల్లె మున్సిపల్ కార్యాలయం వద్ద గాంధీ జయంతి ని పురస్కరించుకొని సత్యాగ్రహ దీక్షకు దిగారు. ఈ సందర్భంగా యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాబీర్ మాట్లాడుతూరాష్ట్ర విభజన జరిగి పదేళ్లు అవుతున్నా ప్రభుత్వ, పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులకు వర్తించే సౌకర్యాలు, మున్సిపల్ టీచర్లకు వర్తించడం లేదన్నారు. ఈ కార్యక్రమం లో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు టి సుధాకర్ నాయుడు, జిల్లా కార్యదర్శి పురం వెంకటరమణ, డివిజన్ కన్వీనర్ సుధాకర్, ప్రాంత అధ్యక్షులు గాలి రవీంద్ర, ఈశ్వర రావు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

జాతిపిత మహాత్మ గాంధీ స్ఫూర్తి కొనసాగిద్దాం

– టిడిపి మండల అధ్యక్షుడు లక్ష్మి రెడ్డి

విశాలాంధ్ర – ఖాజీపేట : స్వాతంత్ర్య సమరాన్ని శాంతియుత మార్గంలో ముందుండి నడిపిన జాతి పిత మహాత్మ గాంధీ స్ఫూర్తిని మనమంతా కొనసాగించాలని ఖాజీపేట మండల టిడిపి అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి పేర్కొన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో గల గాంధీ విగ్రహానికి ఖాజీపేట మండల టిడిపి అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నిగినేని బ్రహ్మనాయుడు, అర్షద్, సుంకు సత్యం, కరెంటు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు టీడీపీ సభ్యులు పాల్గొన్నారు.

ముద్దనూరులో చెకుముకి సైన్స్ సంబరాలు

విశాలాంధ్ర- ముద్దనూరు : చెకుముకి సైన్స్ సంబరాలు 2024 లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాగేశ్వరనాయక్ సమక్షంలో నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్ నందు మూడు పాఠశాల విద్యార్థులు పాల్గొనగా కరిష్మా (10) , రవిచరణ్ (9) మహిధర్ (8), విద్యార్థులు జిల్లా స్థాయిలో ఎన్నిక అయ్యారని తెలిపారు. వీరికి సృజనకుమార్ (జనవిజ్ఞాన వేదిక) కోఆర్డినేటర్ ద్వారా మేముంటోన్ మెడల్స్, సర్టిఫికెట్స్, "విద్యార్థి విజయదహస్యం" పుస్తకం, చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజబాబు, భాస్కర్, సాబశివారెడ్డి, మాబు పాల్గొన్నారు.

బద్వేల్ పురపాలకకార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-బద్వేలు: అహింస, శాంతి అనే ఆయుధాలను ఉపయోగించి ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టి స్వాతంత్ర కాంక్షను నిజం చేసిన జాతిపిత మహాత్మా గాంధీ ఈరోజు మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మునిసిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి మునిసిపల్ కమిషనర్ వి.వి.నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో సచివాలయం శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మ గాంధీ 155వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర- ముద్దనూరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో, పోలీస్ స్టేషన్‌లో మహాత్మ గాంధీ 155 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీ చిత్రపటా లకు ఎంపీడీఓ ముకుంద రెడ్డి, సి ఐ దస్తగిరి, యస్ ఐ మైనుద్దీన్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం గాంధీజీ సేవలను గూర్చి కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్ముడు నమ్మిన సత్యం, అహింస మార్గంలో మనందరం నడుచుకోవాలన్నారు.

మహాత్మా గాంధీ ఆశయాలే స్ఫూర్తి...

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జాతిపిత మహాత్మాగాంధీ గారి 155వ జయంతి సందర్భంగా కడప నగరంలోని గాంధీ మహాత్ముడి విగ్రహానికి టీడీపీ పద్మశాలీ సాధికార సమితి, రాష్ట్ర సభ్యులు మాసా కోదండ రామ్, టీడీపీ బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కోయలకుంట్ల శ్రీనివాసులు, కడప జిల్లా టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుధాకర్ యాదవ్, నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, టిడిపి బిసి నాయకులు వెంకటసుబ్బయ్య తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఘనంగా బీరం విధ్యా సంస్థ దశాబ్ది వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - చెన్నూరు : బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థ దశాబ్ది వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు అట్టహాసంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కడప మున్సిపల్ కమిషనర్ నందన్ డిప్యూటీ కమిషనర్ రాజేష్ విచ్చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ బీరం శ్రీధర్ రెడ్డి విద్యా సంస్థలు రాయలసీమ జిల్లాలో ఎంతో పేరు పొందిన విద్యాసంస్థలుగా ప్రసిద్ధిగాంచాయని ఈ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసించడం అనేది విద్యార్థుల యొక్క అదృష్టమని తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తపన ఉన్న విద్యార్థులకు ఈ బీరం విద్యాసంస్థలు ఒక వేదిక అవుతుందన్నారు. ప్రారంభించిన పది సంవత్సరాలలోనే ఇంత గొప్ప అభివృద్ధి ని సాధించి ఇంకొక బ్రాంచ్ ను కూడా ప్రారంభించడం అనేది గొప్ప విషయం అన్నారు.కార్యక్రమంలో కడప జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బీరం విద్యాసంస్థల అధినేత అయిన బీరం సుబ్బారెడ్డి, చైర్ పర్సన్ సరస్వతమ్మ మాట్లాడుతూ మా కుమారుడైన బీరం శ్రీధర్ రెడ్డి ఆశయాలకు, ఆలోచనలకు ప్రతిరూపమే ఈ బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాల అన్నారు.ఇక్కడ ఉన్న ప్రతి విద్యార్థి ముఖంలో కూడా మా కుమారుడు శ్రీధర్ రెడ్డి మాకు కనిపిస్తాడని వారు ఈ సందర్భంగా తెలిపారు.ఇక్కడ విద్యను అభ్యసించే ప్రతి విద్యార్థిని కూడా భవిష్యత్తులో ఉన్నత స్థానంలో చూడాలనే ఆశ మాకు ఉందని దానికోసం మేము మరియు మా ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తాము అన్నారు.ఈ ఆనందోత్సవ వేడుకలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, డాన్సులు మరియు నవదుర్గ అలంకారాలు అందరిని ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో బీరం విద్యాసంస్థల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ , పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, కళాశాల ప్రిన్సిపల్ హేంచందర్, కడప బ్రాంచ్ ప్రిన్సిపల్ బషీర్ అహ్మద్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మహాత్మ గాంధీ చిత్రపటానికి నివాళులు

విశాలాంధ్ర-ముద్దనూరు :స్థానిక వైసీపీ కార్యాలయంలో సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా,స్వాతంత్రన్ని అందించిన మహనీయుడు,జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి,సునీల్ యాదవ్, గోపాలకృష్ణయ్య,శ్రీనివాసులు,సూర్యమునిరెడ్డి,ప్రతాప్,విజయ్ పాల్గొన్నారు.

బద్వేల్ పట్టణంలో ఘనంగా గాంధీ జయంతి

విశాలాంధ్ర-బద్వేల్ : గాంధీ జయంతి వేడుకలు బద్వేల్ పట్టణంలో గాంధీ జయంతి సందర్భంగా గాంధీ సర్కిల్లో గాంధీ విగ్రహానికి పూలదండ సమర్పించి హిందూ పరిషత్ ధర్మం ఆధ్వర్యంలో హిందువులంతా ఒకటేనని నినాదంతో చాటి తెలిపారు. తిరుమలలో జరిగిన కల్తీ లడ్డు గురించి జనసేన నాయకులు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో లడ్డు కల్తీ లో ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా చేశారని అటువంటి వారిని దేవుడు క్షమించడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంకల రాంబాబు సింగంశెట్టి వెంకట సుబ్బయ్య జనసేన మురళి పొరపాటు సురేంద్ర పెరుగు వెంకటసుబ్బయ్య మొదలైన వారు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలి - ఎమ్మెల్సీ పి.ఆర్

విశాలాంధ్ర - జమ్మలమడుగు : మహాత్మాగాంధీ ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలని, క్రమశిక్షణ, పట్టుదల, శాంతిమార్గం ఆధారంగా లక్ష నిర్దేశన చేసుకొని యువత పని పనిచేసినప్పుడే గాంధీజీ ఆశయ సాధన కోసం పాటుపడిన వారు అవుతామని ఎమ్మెల్సీ పోన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా జమ్మలమడుగు పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గిరిధర్ రెడ్డి, ఉప్పలపాడు శ్రీనివాసులు రెడ్డి, కృష్ణారెడ్డి, యోబు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

యువతకు జాతిపితే ఆదర్శం కావాలి

విశాలాంధ్ర – రైల్వేకోడూరు: భారతదేశ యువతకు జాతిపితే ఆదర్శం కావాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. మహత్మగాంధీ 156 వ జయంతి,లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా బుధవారం ఉదయం టోల్ గేట్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి కూటమి నాయకులు బత్యాల చంగల్ రాయులు, తిప్పన కృష్ణయ్య, బత్తిన ఆనంద్ యాదవ్, పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్, సయ్యద్ లాల్ భాష, మారెళ్ళ రామకృష్ణ,జి మణిదీప్తికుమార్, కటారు అలివేలమ్మ, కొప్పరపు అరవింద్, పులెల రమేష్ బాబు,కొమ్మా శివ,తెనేపల్లి చిన్న,దాసరాజు జయప్రకాష్ నారాయణ వర్మ, గడ్డం చంగల్ రాజు, తోట శ్రీనివాసులు, వాక్చర్ల సుబ్బారావు, నాగినేని బాలసుబ్రమణ్యం, పులపత్తూరు రామసుబ్బారెడ్డి, ఊటుకూరు చలపతి,మానవత స్వచ్ఛంద సేవా సంస్థ బోర్డు చైర్మన్ కీర్తిపాటి ప్రసాద్ వర్మ డైరెక్టర్స్ బృందం, మందపాటి శంకరయ్య,చౌడవరం సుబ్బనరసయ్య తదితరులు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.దేశ భక్తిగీతాలు పాడుతూ,భజన చేస్తూ గాంధీకి నివాళులు అర్పించారు.

మహాత్మునికి కడప ఎమ్మెల్యే ఘన నివాళి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :దేశానికి స్వాతంత్ర్యం కోసమే మోహన్ దాస్ కరీంచంద్ గాంధీ జన్మించారని, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి కీర్తించారు. మహాత్మా గాంధీ 155వ జయంతిని పురస్కరించుకొని, బుధవారం కడప నగరం వన్‌టౌన్ వద్ద గాంధీ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రంలోని పోరు బందర్ లో 1869, అక్టోబర్ 2న జన్మించిన గాంధీ, భారతదేశానికి స్వాతంత్ర్య ఉద్యమానికి పిలుపునిస్తే, దేశ ప్రజలు ఏకతాటిపై నిలిచి, ఆయన వెంట నడిచారని అన్నారు. మహాత్మ గాంధీ చూపిన మార్గంలో యువత నడవాలన్నారు.

మహాత్ముడి జయంతి - కందుల విద్యా సంస్థ ఘన నివాళి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా కడప నగరంలోని ఐటీఐ సర్కిల్ వద్ద గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కెయస్ఆర్ఎం ప్రిన్సిపాల్ డాక్టర్ వివిఎస్ మూర్తి మాట్లాడుతూ ప్రేమే ఆయన ఆయుధం, అహింసా ఆయన శాసనం, సత్యమే సర్వస్వమని బ్రిటిష్ పాలకుల కబంధ హస్తాల నుంచి దేశాన్ని విముక్తి చేసేందుకు మన జాతిపిత దేశభక్తి స్ఫూర్తి రగిలించే ఆయన ఆశయాలు చాలా గొప్పవన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ప్రేమ్ కుమార్, వివిధ విభాగాధిపతులూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సురేష్ బాబు, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ కె.రామోహన్ రెడ్డీ, కల్చరల్ క్లబ్ ఇంచార్జ్ వీర శంకర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గాంధీజీ కన్న కలల గ్రామ స్వరాజ్యం జగన్‌తోనే సాధ్యం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గాంధీజీ కన్న కలలు గ్రామ స్వరాజ్యం జగన్మోహన్ రెడ్డి వల్లనే సాధ్యమని వైయస్సార్సీపి కడప జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష అన్నారు. బుధవారం గాంధీజీ జయంతి సందర్భంగా కడప నగరంలోని వైసిపి పార్టీ కార్యాలయం నందు, వై వి స్ట్రీట్ వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, మాజీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ పాక సురేష్, సోషల్ వెల్ఫేర్ బోర్డ్ మాజీ చైర్మన్ పులి సునీల్ కుమార్, జయ చంద్రారెడ్డి కరీముల్లా రంజన్ రెడ్డి, శ్రీనివాసులు, కిరణ్, వినోద్, త్యాగరాజు, రామలక్ష్మణ రెడ్డి, రమణ, మల్లికార్జున, మహిళ నాయకురాలు వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర – మైదుకూరు : మైదుకూరులోని శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజు డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువతరం మధ్య భరతమాత మరియు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి జేజేలు పలికారు.రవి కళ్యాణ్ మాట్లాడుతూ నిస్వార్థ రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం భారతరత్న మాజీ ప్రధానమంత్రి ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు లాల్ బహుదూర్ శాస్త్రి పుట్టినరోజు కూడా ఇదే రోజున అని తెలిపారు. గాంధీజీ కలలుగన్న స్వరాజ్యం ఆయన సాధించే సమరంలో అమర జ్యోతిలే వెలిగారన్నారు. స్వాతంత్ర సమరయోధుడిగా సత్యం అహింస వాదిగా ఈనాటి యువతరానికి ఆదర్శంగా నిలుస్తూ ఉన్నారని తెలిపారు.

నేషనల్ హైవే పనులను రైతులు అడ్డుకోవద్దు

భూములు కోల్పోయిన రైతుల ప్రభుత్వం అండ:ఇంచార్జ్ఆర్డిఓ చంద్ర మోహన్

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని మల్లేపల్లి లింగాలదిన్నె పల్లె, ముదుమాల గ్రామపంచాయతీలలో నేషనల్ హైవే సిక్స్ లైన్ హైవే పనులను రైతులు అడ్డుకోవద్దని వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తామని బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్ రైతులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోల్పోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా చూస్తామని రికార్డును పరిశీలన చేసి తగు న్యాయం చేస్తామన్నారు. ప్రస్తుతం రికార్డుల్లో ఉన్న వారికి అమౌంట్ పే చేస్తామని వారం వారం పరిశీలన ఉంటుందని ఏ ఒక్క రైతు బాధపడకుదని అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తా మన్నారు. వన్ బిఅడంగల్ ఆర్ హెచ్ ఆర్ ప్రకారంగా వారికి న్యాయం జరుగుతుం దని పి ఓ టి భూములు, డికెటు భూములపై క్షుణ్ణంగా పరి శీలిస్తామని భూమి హక్కుల ఉన్న వారికి న్యాయం చేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, దామోదర్ రెడ్డి, విఆర్ఓ, జాన్సి, సర్వేరు, స్థానిక సర్పంచ్ భర్త, ముని రెడ్డి ఆగిపోయిన రమణ యాదవ్, రమేష్, బాల సిద్దయ్య బాబు, రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

హ్యూమన్ రైట్స్ సౌత్ ఇండియా ప్రెసిడెంట్‌గా షేక్ జుబేర్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : హ్యూమన్ రైట్స్ సౌత్ ఇండియా ప్రెసిడెంట్ గా రైల్వే కోడూరుకు చెందిన షేక్ జుబేర్‌ను నియమించారు. హ్యూమన్ రైట్స్ నేషనల్ ఛైర్మన్ గాజుల శ్రీనివాసరావు నుండి నియామక ఉత్తర్వులు జుబేర్ అందుకున్నారు.బుధవారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా జుబేర్ మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ సంస్థ విధివిధానాలకు కట్టుబడి పని చేస్తానన్నారు. పేదలకు అండగా ఉంటానన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు అన్యాయం జరిగితే సహించనన్నారు. సౌత్ ఇండియా ప్రెసిడెంట్ పదవికి న్యాయం చేస్తానన్నారు.పేద ప్రజలకు ఏ సమస్య వచ్చినా క్షేత్రస్థాయిలో అందరితో చర్చించి ముందుండి పరిష్కరిస్తానన్నారు.నా పై నమ్మకం ఉంచి కట్ట బెట్టిన సౌత్ ఇండియా ప్రెసిడెంట్ పదవికి న్యాయం చెస్తానన్నారు.ఛైర్మన్ గాజుల శ్రీనివాసరావుకు షేక్ జుబేర్ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం:మంత్రి మండిపల్లి

విశాలాంధ్ర-గాలివీడు: ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రవాణా క్రీడ యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం ఆయన మండల కేంద్రంలోని ఓ ప్రవేటు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ప్రజా వేదికను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వివిధ రకాల పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల నుంచి పింఛన్లను పెంచి ఇచ్చిన ఘనత చంద్రబాబుదేనని కొనియాడారు.దీపావళి నుంచి మహిళలకు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.అనంతరం ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి, పూలికుంట సర్పంచ్ పార్థసారధి రెడ్డి,మాజీ సర్పంచులు మహమ్మద్ రియాజ్ ,శ్రీనివాస్ రాజు,భద్రపనాయుడు, ప్రభాకర్ నాయుడు,మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కేడేం. లక్ష్మయ్య, టిడిపి నాయకులు రామ్మోహన్ నాయుడు, శ్రీకాంత్ రెడ్డి,వెంకట శివారెడ్డి, ధర్మారెడ్డి, రాఘవులు,తదితరులు పాల్గొన్నారు.

సెలవుల్లో పాఠశాలలు, ప్రైవేట్ తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు

- జిల్లా విద్యాశాఖ అధికారి శివప్రకాశ్ రెడ్డి హెచ్చరిక

విశాలాంధ్ర-రాయచోటి :అక్టోబర్ 2 (నేటి) నుంచి 13 వ తేదీ వరకు అన్నమయ్య జిల్లా నందలి అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించిందని, ఈ మేరకు రాష్ట్ర పాఠశాల విద్యా సంచాలకులు ఉత్తర్వులు జారీ చేశారని జిల్లా విద్యాశాఖ అధికారి యు. శివప్రసాద్ రెడ్డి బుధవారం ఒక ప్రకట నలో తెలిపారు. ఈ సెలవు రోజులలో ఏ విధమైన పాఠశాలలు, ప్రైవేటు తర గతులు, పిల్లలకు ఇతరత్రా ఎలాంటి తరగతులు నిర్వహించరాదని అన్నమయ్య జిల్లా నందలి అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్, ఏపీ మోడల్ పాఠశాలలు, కేజీబీవీలు, ప్రభుత్వేతర యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లకు తెలియజేయడమైనదన్నారు. ఎవరైనా ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను ఉల్లంఘించిన పాఠశాల యాజమాన్యాలపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా విద్యశాఖాధికారిపేర్కొన్నారు.

శాఖాహారంలోనే పోషక విలువలు : మాజీ మంత్రి డీఎల్

విశాలాంధ్ర - ఖాజీపేట : శాఖాహారంలోనే అత్యధికంగా ప్రొటీన్లు, విటమిన్లతో కూడిన పోషక విలువలు ఉంటాయని అందువల్ల అందరూ కూడా శాఖాహారం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి అన్నారు. శాఖాహార దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఖాజీపేటలో పిరమిడ్ ధ్యాన మందిరం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సద్భావన ర్యాలీని డీఎల్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శాఖాహారాన్ని చాలా మంది ఇష్టపడతారని, ప్రముఖుల్లో చాలా మంది శాఖాహారులేనని తెలిపారు. శాఖాహార దినోత్సవం జరుపుకోవడం సమాజానికి ఎంతో అవసరమన్నారు. అనంతరం శాంతి ర్యాలీ ఖాజీపేట కూడలి నుండి మెయిన్ బజారు మీదుగా సాగింది.ర్యాలీలో పిరమిడ్ ధ్యాన మందిరం సభ్యులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిష్కారం కాని సమావేశాలు ఎందుకు.. గ్రామ సభలో ప్రజల ఆగ్రహం

విశాలాంధ్ర-చెన్నూరు : ప్రతిసారి సమావేశాలు నిర్వహించడమే తప్ప సమస్యలు పరిష్కారం కావడం లేదంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు గాంధీ జయంతి సందర్భంగా పంచాయతీ కార్యాలయ ఆవరణంలో సర్పంచ్ సిద్ది గారి వెంకటసుబ్బయ్య అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభ రసాభాస గా సాగింది. గత పదేళ్లుగా జాతీయ రహదారి పై బస్సు షెల్టర్ లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రయాణికులు బస్సుల కోసం ఎండలో వానలో వేచి చూడాల్సి వస్తుందని అంతే కదా దుకాణదారులు వారి షాపుల ముందు నిలబడనీయడం లేదని ప్రజలు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. అంతేకాక వృద్ధులు ఎండ తీవ్రత తట్టుకోలేక స్పృహ కోల్పోయిన సందర్భాలు అనేక ఉన్నాయని వారన్నారు. ప్రతి గ్రామ సభలో ఈ విషయంపై చర్చ జరుగుతున్నప్పటికీ సమస్య మాత్రం పరిష్కారం కాలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాక గ్రామంలో పందుల బెడద ఎక్కువగా ఉందని పంట పొలాలను నాశనం చేయడంతో పాటు చిన్నారులపై దాడులు చేయడం ఇళ్లలోకి చొరబడటం చేస్తున్నాయన్నారు. పందులపై అనేకమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం మాత్రం శూన్యంగానే కనిపిస్తుంది అన్నారు. అంతేకాక గ్రామంలో కుక్కలు అధిక సంఖ్యలో ఉన్నాయని ప్రజలపై దాడులకు పాల్పడుతున్నాయన్నారు. వీటిపై కూడా పంచాయతీ అధికారులకు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ పట్టించుకోవడంలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు . వీటన్నిటిపై మరో మారు పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డికి గ్రామ ప్రజలు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు గాంధీజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జి ఎన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం కోసం గాంధీజీ కలలు కన్నారన్నారు.శాంతి అహింసా మార్గంతో మనకు స్వాతంత్రాన్ని సంపాదించాన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మండల ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో మండలం అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తుందన్నారు. ఇంకా మండలాన్ని అభివృద్ధిపరిచేందుకు ప్రణాళికలో సిద్ధం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి గౌస్ పీర్ పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికి తీసేందుకే క్రీడా, సాంస్కృతిక పోటీలు

యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకల పోటీల్లో డాక్టర్.సి.ఓబుల్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఉపాధ్యాయులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు క్రీడ మరియు సాంస్కృతిక పోటీలు ఎంతగానో తోడ్పడతాయని ప్రముఖ వైద్యులు డాక్టర్.సి .ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా కడప నగరంలోని అంధుల పాఠశాలలో యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులైన దివ్యాంగులకు నిర్వహిస్తున్న క్రీడ, సాంస్కృతిక పోటీలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్.సి.ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలను పురస్కరించుకొని విభిన్న ప్రతిభావంతులైన దివ్యాంగ ఉపాధ్యాయులకు క్రీడా సాంస్కృతిక పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు.యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అంధుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎబినేజర్, యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శి ఎస్.ఏజాస్ అహ్మద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులరాలు డి.రూతు ఆరోగ్య మేరీ, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, అంధ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు పి.పార్థసారథి, స్టాఫ్ సెక్రటరీ ఎ.రాజా, అంధ ఉపాధ్యాయుల సంఘం నాయకులు ఎస్.లక్ష్మణరావు, వి.సుబ్బరాయుడు, కె.సుబ్బరాయుడు, భాస్కర్ రెడ్డి, బాలయ్య, ఎ.నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ ప్రాంతీయ కార్యాలయం రీజనల్ డైరెక్టర్ గా డాక్టర్ రామ గిడ్డయ్య

విశాలాంధ్ర-కడప : వైద్య ఆరోగ్యశాఖ ప్రాంతీయ కార్యాలయం జోన్-4 రీజనల్ డైరెక్టర్‌గా డాక్టర్ బి. రామగిడ్డయ్య నియమితులయ్యారు. ఈయన విశాఖపట్నం రీజనల్ డైరెక్టర్‌గా విధులను చేపడుతున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయన బదిలీపై కడప ఆర్డీగా రానున్నారు. ఆయన త్వరలో బాధ్యతలను చేపడతారు.

ఉపాధి హామీ కొత్త పనులపై గ్రామ సభలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండలంలోని సోమిరెడ్డి పల్లె గ్రామపంచాయతీలో గాంధీ జయంతిని పురస్కరించుకొని మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో 2025- 2026 ఆర్థిక సంవత్సరానికి కొత్త పనులను గుర్తించవలెనని గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 2024- 2025 ఆర్థిక సంవత్సరంలో ఏ పనులు చేసినాము ఎంత విలువ చేసే పనులు చేశామన్నారు. ఎన్ని పని దినాలు చేయగలిగినాము, ఎంతమందికి వంద రోజులు పూర్తి చేసుకున్నారు. మొదలగు విషయాలు చదివి వినిపించడం జరిగింది. అలాగే 2025-26 వరకు సంవత్సరానికి ఎలాంటి పనులు గుర్తించ వలెనని, గ్రామ సభలో చదివి వినిపించడం, చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏ.పో మల్లికార్జున రావు, ఉపాధి ఏపీవో, హరికృష్ణ ఈసీ జగన్మోహన్ రెడ్డి పంచాయతీ సెక్రెటరీ వెలుగు, ఉపాధి కూలీలు ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మట్లి పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా - సర్పంచ్ నాగార్జున ఆచారి

విశాలాంధ్ర-రాయచోటి :గ్రామ ప్రజల సహకారంతో మట్లి పంచాయతీని జిల్లాలో ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ సోమారపు నాగార్జున ఆచారి అన్నారు. వీరబల్లి మండలం మట్లి పంచాయతీ సచివాలయంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా నాగార్జున ఆచారి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా కుల మతాలకతీతంగా ప్రజా సమస్యలు పరిష్కరించడం ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం గ్రామంలో తాగునీటి ఎద్దడి నివారణకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. కరెంటు రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.ఈవోపీఆర్డి రామచంద్రారెడ్డి, ఏపీవో నాగరాజులు మాట్లాడుతూ ఉపాధామీ నిధుల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో సిమెంట్ రోడ్లు త్రాగునీటి సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్ టిడిపి నాయకులు నాగభూషణం నాయుడు, చంద్రబాబునాయుడు, చేనేత అధ్యక్షులు పుల్లగూర ధర్మయ్య, చెన్నకేశవులు, సచివాలయం సిబ్బంది, పంచాయతీ, వార్డు మెంబర్లు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

బోరెడ్డిగారిపల్లెలో ఉచిత పశు చికిత్స శిబిరం

విశాలాంధ్ర-రాయచోటి :ఈనెల 3న చిన్నమండెం మండలం బోరెడ్డిగారిపల్లెలో ఉదయం 8 గంటలకు ఉచిత పశు చికిత్స శిబిరం, సంకర జాతి దూడల ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్ పిళ్లై బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పశు చికిత్స శిబిరం, సంకర జాతి దూడల ప్రదర్శన ప్రారంభిస్తారన్నారు. పాడి రైతులు, గొర్రెలు, మేకల పెంపకం దారులు పాల్గొని తమ పశువులకు, జీవాలకు ఉచిత పశు వైద్య సేవలు సూచనలు పొందాలని కోరారు. ఖనిజ లవణాల మిశ్రమం, మందుల పంపిణీ చేయడం జరుగుతుందని, అలాగే ఎంపిక చేయబడిన దూడలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేస్తారన్నారు.